www.vishalabharati.com
epaper.vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
11 ఆగస్టు 2026
సంపుటి:4 సంచిక: 216

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## నీళ్లపై బీఆర్ఎస్ కాంగ్రెస్ వార్

- ప్రాజెక్టుల సమీక్షపై ఆగస్టు 18 సమావేశ వివాదం
- ప్రాజెక్టుల అనుమతులపై కేంద్రానికి హరీష్ రావు డిమాండ్
- ఏపీ అభ్యంతరాలు గత 12 ఏళ్లుగా జరిగేవేనన్న మంత్రి ఉత్తమ్
- రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని ఆరోపణ
- ఏపీ అభ్యంతరాలను తిప్పికొట్టి సీతారామ క్లియరెన్స్ సాధించాం
- నీటి పారుదల అంశంపై ఇరు పార్టీల పరస్పర విమర్శలు

02

## శ్రీచైతన్య స్కూల్‌లో ర్యాగింగ్

- విద్యార్థి అభిషేక్‌పై తోటి విద్యార్థుల కర్రలతో దాడి
- దాడిని కప్పిపుచ్చేందుకు మెట్ల నుంచి పడినట్లు అబద్ధాలు
- కార్పొరేట్ పాఠశాలల్లో పిల్లలకు రక్షణ కరవైందని ఆందోళన

03



## వైరల్ ఫీవర్లతో ఆస్పత్రులు కిటకిట!



- చిన్నారుల్లో అధిక జ్వరంతో ఫిట్స్ వచ్చే ప్రమాదముందని హెచ్చరిక
- తెలంగాణలో పెరుగుతున్న వైరల్ ఫీవర్లతో ఆసుపత్రులు కిటకిట
- వర్షా లు, వాతావరణ మార్పులు, కలుషిత నీటితో ఇన్ఫెక్షన్లు
- లక్షణాలు తీవ్రంగా ఉంటే డాక్టర్‌ను సంప్రదించాలి
- సొంత వైద్యం, యాంటీబయాటిక్స్ వాడకూడదని సూచన
- ఫీవర్ క్లినిక్స్ ఏర్పాటు, పారిశుద్ధ్య చర్యలు అవసరం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఓపీ కౌంటర్లు జ్వర బాధితులతో కిటకిటలాడుతున్నాయి. గత నాలుగైదు రోజులుగా జ్వర కేసులు ఒక్కసారిగా పెరిగాయని పలువురు వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా వర్షాలు కురుస్తుండటం, వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడం, నీరు-ఆహారం కలుషితం కావడం వంటి కారణాలతో వైరల్ ఇన్ఫెక్షన్లు, డయేరియా కేసులు కూడా పెరుగుతున్నాయి. కొన్ని జిల్లాల్లో పరిస్థితి మరింత ఎక్కువగా కనిపిస్తోంది. హైదరాబాద్‌లోని గాంధీ, ఉస్మానియా, ఫీవర్ ఆస్పత్రుల్లో ఓపీకి వస్తున్న ప్రతి పది మందిలో దాదాపు తొమ్మిది మంది జ్వరంతో వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో గత వారం ప్రతి పది ఓపీ కేసుల్లో నాలుగైదు జ్వర కేసులు నమోదైతే.. ఇప్పుడు ఏడు నుంచి ఎనిమిది కేసుల వరకు

మిగతా 6లో..



తెలంగాణలో వర్షా ల కొరత తీరాలని కోరుకుంటూ ప్రభుత్వం తరఫున ప్రత్యేక ప్రార్థనలు, వరుణ యాగాలు నిర్వహిస్తున్నారు. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ విజయ్ విహార్ గెస్ట్‌హౌస్‌లో ఘనంగా యాగం చేపట్టారు. మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. కృష్ణా, గోదావరి బేసిన్లలో సమృద్ధిగా వానలు కురవాలని, తాగు సాగు నీటి ఇబ్బందులు రాకూడదని ఈ పూజల ముఖ్య ఉద్దేశం. హిందూ సంప్రదాయంలో వరుణుడిని జలాధిపతిగా కొలుస్తారు. వర్షా లు లేని కాలంలో ఇలాంటి శాంతి హోమాలు చేయడం అనాదిగా వస్తున్న ఆచారమే.

# వరుణ యాగం ఒకవైపు.. నీటి గండం మరోవైపు!

## వర్షా ల కోసం నాగార్జునసాగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పూజలు

- రాష్ట్రంలో 5 శాతం తక్కువ వానలు నమోదు
- జిల్లాల వారీగా మారుతున్న వర్షపాత పరిస్థితులు
- వర్షాభావంతో క్రమంగా తగ్గుతున్న నీటి మట్టాలు
- ప్రత్యామ్నాయ సాగు, తక్కువ నీటితో పండే పంటలపై దృష్టి
- ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టాల్సిన అవసరం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కేసీఆర్ హయాంలోనూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం యాదగిరిగుట్ట, భద్రాచలం తదితర ప్రముఖ పుణ్యక్షేత్రాలలో కూడా ప్రత్యేక పూజలు చేయిస్తోంది. కేవలం ఒక పార్టీకి లేదా ప్రభుత్వానికి పరిమితం కాకుండా ప్రజల నమ్మకాల ప్రకారం కాలానుగుణంగా పూజలు జరుగుతుంటాయి. ఎల్ నినో ప్రభావం ఉన్నంత మాత్రాన రాష్ట్రం మొత్తం ఎప్పుడూ కరువు బారిన పడదు. ఏ ప్రాంతంలో ఎంత వర్షం పడింది, రిజర్వాయర్లకు నీరు ఎంత చేరింది అనే అంశాలపైనే అసలైన సాగు ఆధారపడి ఉంటుంది. రాష్ట్రంలో జూన్ మొదటి వారం నుంచి ఆగస్టు పదవ తేదీ వరకు సాధారణంగా 430 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాలి. కానీ ఇప్పటివరకు 406 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే పడింది. అంటే సాధారణం కంటే 23 మిల్లీమీటర్ల లోటు ఏర్పడింది. శాతాల వారీగా చూస్తే సుమారు 5 శాతం తక్కువ వానలు కురిశాయి. అయితే జిల్లాల వారీగా పరిశీలిస్తే

మిగతా 2లో..

## అడవి బిడ్డల అరణ్య రోదన

- మన్ననూర్ ఐటీడీఏలో తీవ్ర సిబ్బంది కొరత
- పూర్తి స్థాయి ప్రాజెక్ట్ ఆఫీసర్ నియామకం పెండింగ్
- 338 నాలుగో తరగతి పోస్టులు ఖాళీగా ఉన్నాయి
- ఉపాధి హామీ పనులు నిలిచిపోయాయి
- ఆశ్రమ పాఠశాలల్లో అధ్వానంగా నిర్వహణ
- రేషన్ అందక చెంచులకు ఆకష్టాలు తప్పట్లేదు




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** నల్లమల అడవులలో నివసించే చెంచు గిరిజనుల జీవితాలు అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలోని మన్ననూర్ ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీలో సిబ్బంది కొరత వేధిస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అడవి బిడ్డలకు పూర్తిగా దూరమయ్యాయి.

మిగతా 2లో..

## పాంచజన్య సంకల్ప సభ ఫిక్స్ !

- ఆగస్టు 26న నిజామాబాద్ కలెక్టరేట్ గ్రౌండ్‌లో భారీ సభ
- సభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని పిలుపు
- ఏర్పాట్ల బాధ్యతలు స్వీకరించిన కోరుట్ల ఇన్‌ఛార్జ్
- ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడమే సభ లక్ష్యం
- ట్రాఫిక్, పార్కింగ్, తాగునీరు వంటి వసతుల కల్పన
- సభను విజయవంతం చేసేందుకు గులాబీ దళం కసరత్తు



03



## పొంగులేటి Vs కౌశిక్ రెడ్డి

- కమలాపూర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవం
- హాజరైన మంత్రులు పొంగులేటి, పొన్నం, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి
- కేసీఆర్ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాన్ని గాలికి వదిలేసిందని ఆరోపణ
- ఇది రాజకీయ వేదిక కాదని స్పష్టం చేసిన ఎమ్మెల్యే
- సభలో జై కాంగ్రెస్, జై కేసీఆర్ నినాదాలతో టెన్షన్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. స్థానిక హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కూడా ఈ అధికారిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని గూడూరు, మరిపల్లిగూడెం అలాగే కమలాపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. ఇండ్ల పంపిణీ అనంతరం స్థానికంగా ఉన్న ఒక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో రాజకీయ ఆరోపణలు ప్రారంభమయ్యాయి. అధికార పార్టీ నేతలు ప్రతిపక్షంపై విమర్శలు

మిగతా 2లో..


## 73 లక్షల ఓట్లు ఔట్

- ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే పూర్తి
- రాష్ట్రవ్యాప్తంగా 73 లక్షలకు పైగా బోగస్ ఓట్ల తొలగింపు
- తెలంగాణలో ప్రస్తుతం 3,38,26,448 మంది ఓటర్లు నమోదు
- యాదాద్రి భువనగిరి జిల్లా 94.30 శాతంతో ప్రథమ స్థానం
- ఈ నెల 17న ఓటర్ల ముసాయిదా జాబితా అధికారిక విడుదల
- అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా వెల్లడించనున్న ఈసీ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యూమరేషన్ ప్రక్రియ తాజాగా ముగిసింది. ఈ సర్వేలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 73 లక్షలకు పైగా ఓట్లను తొలగించారు. దీంతో తెలంగాణలో మొత్తం ఓటర్ల సంఖ్యపై ఒక స్పష్టత వచ్చింది. త్వరలోనే తుది జాబితాను విడుదల చేసేందుకు ఎలక్షన్ కమిషన్ సన్నాహాలు చేస్తోంది. తాజా ఎన్యూమరేషన్ డేటా ప్రకారం తెలంగాణలో ప్రస్తుతం మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తేల్చారు. బోగస్ ఓట్లు, డబుల్ ఓట్లు, వలస వెళ్లినవారు. మరణించిన వారి వివరాలను పక్కాగా

మిగతా 3లో..



## అక్కడ దోస్తీ.. ఇక్కడ కుస్తీ!

- జీహెచ్ఎంసీ ఎన్నికల వేళ బీజేపీ, జనసేన మధ్య పొత్తుపై సందిగ్ధత
- తెలంగాణలో ఒంటరి పోరుకే ఇరు పార్టీల నేతల మొగ్గు
- పవన్ కల్యాణ్ వివాదాస్పద వ్యాఖ్యలతో వ్యతిరేకిస్తున్న కమలనాథులు
- సెటిలర్ ఓటర్లను ఆకట్టుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి మాస్టర్ స్ట్రోక్
- పొత్తు లేకపోతే చీలనున్న ఓటు బ్యాంకు, మారనున్న రాజకీయ సమీకరణాలు
- ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే నాటికి తేలనున్న అంతిమ చిత్రమది

03

# పొంగులేటి Vs కౌశిక్ రెడ్డి



మొదటిపేజీ తరువాయి

గుప్పించడంతో సభలో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. ప్రభుత్వం చేపట్టిన ఈ సంక్షేమ కార్యక్రమం అందరిలోనూ ఆసక్తిని రేకెత్తించింది. సామాన్య ప్రజలు సొంతింటి కల నెరవేరుతున్న సంతోషంలో ఉంటే నాయకులు మాత్రం పరస్పర విమర్శలతో వాతావరణాన్ని మార్చేశారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ మాట్లాడతూ పూర్వ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. గతంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని మంత్రులు ఆరోపించారు. నిర్మాణాలు పూర్తి చేయకుండా పేద ప్రజలను మోసం చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిచిపోయిన పనులను వేగవంతం చేసి పూర్తి చేశామని తెలిపారు. అర్హులైన నిరుపేద లబ్ధిదారులను గుర్తించి పారదర్శక పద్ధతిలో ఇండ్లను పంపిణీ చేస్తున్నామని వారు స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అయితే ఈ వ్యాఖ్యలు సభికులను ఆకట్టుకున్నప్పటికీ, వేదికపై ఉన్న ప్రతిపక్ష శాసనసభ్యుడికి తీవ్ర ఆగ్రహం తెప్పించింది. మంత్రులు చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రేరేపితంగా ఉన్నాయని భావించిన స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. పేదలకు ఇస్తున్న ఈ ఇళ్ల విషయంలో కూడా రాజకీయం చేయడం తగదని అందరూ భావించారు. మంత్రుల ప్రసంగం ముగిసిన వెంటనే హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మైక్ అందుకుని తీవ్ర నిరసన తెలిపారు. ఇది పూర్తిగా రాజకీయ వేదిక కాదని, కేవలం పేద ప్రజల ఇండ్ల పంపిణీ కార్యక్రమం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ సమయంలో రాజకీయ విమర్శలు చేయడం, వాస్తవాలకు విరుద్ధమైన అబద్ధాలు చెప్పడం సరికాదని కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. గడచిన ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్మాణాల గురించి మాట్లాడటంలో అర్థం లేదన్నారు. తాము కూడా ప్రజా సంక్షేమం కోసమే పనిచేశామని, ప్రజల ముందే నిజాలు మాట్లాడాలని డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలతో సభ ఒక్కసారిగా వేడెక్కింది. కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో కేకలు వేసుకున్నారు. దీంతో సమావేశ మందిరంలో తీవ్ర గందరగోళ వాతావరణం ఏర్పడింది. ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న శుభవేళలో ఈ రకమైన గొడవలు జరగడం చాలా బాధాకరమైన విషయం. శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ప్రతిగా కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా స్పందించాయి. సమావేశ మందిరం మొత్తం జై కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తింది. అదే సమయంలో బీఆర్ఎస్ శ్రేణులు కూడా దీటుగా స్పందించి జై కేసీఆర్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఇరు పార్టీల కార్యకర్తల పరస్పర నినాదాలతో ఆ ప్రాంతం రణరంగంగా మారింది. పోలీసులు వెంటనే అప్రమత్తమై ఇరు వర్గాల నాయకులను సజ్జగు చేయడానికి తీవ్రంగా శ్రమించారు. ఉద్రిక్తత మరింత పెరగకుండా సభా ప్రాంగణంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రులు, శాసనసభ్యులు జోక్యం చేసుకుని కార్యకర్తలను శాంతింపజేయడానికి ప్రయత్నించారు. అయినప్పటికీ ఉద్రిక్తత పూర్తిగా తగ్గలేదు. ఇలాంటి అధికారిక ప్రభుత్వ కార్యక్రమాలలో రాజకీయ నాయకులు పరస్పరం విమర్శలు చేసుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని స్థానికులు అభిప్రాయపడ్డారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు తీసుకున్న చర్యలు ఎంతో కీలకంగా మారాయి. ఈ సంఘటన రాష్ట్ర రాజకీయాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య పెరుగుతున్న రాజకీయ వైరుధ్యాలకు ఈ ఘటన అద్దం పడుతోంది. అభివృద్ధి కార్యక్రమాలలో కూడా రాజకీయాలు ప్రవేశించడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్ల పంపిణీ పండుగ లాంటి వాతావరణంలో జరగవలసిన కార్యక్రమం ఇలా వివాదాలపాలవడం అందరినీ విస్మరణకు గురిచేసింది. నేతలు సంయమనం పాటించి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మేధావులు సూచిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ కమలాపూర్ లో జరిగిన ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ వేదిక రాజకీయ రణరంగంగా మారడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. రాబోయే రోజుల్లో ఈ వివాదం ఏ పరిణామాలకు దారితీస్తుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలి

- **నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను ఉపసంహరించాలి**
- **మహబూబాబాద్‌లో ఎస్‌కేఎం ఆధ్వర్యంలో రాస్తారోకో.. పలువురు అరెస్ట్**

**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి:** అమెరికాతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని, దేశ వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని దెబ్బతీసే విధానాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విరమించుకోవాలని రైతు, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్న నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని మదర్ థెరిసా సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ పెద్దఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆందోళనకారులు రహదారిపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పోలీసులు పలువురు ఆందోళనకారులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్ గుజ్జు దేవేందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేక వీరన్న, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు, జిల్లా అధ్యక్షుడు సనప పొమ్మయ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు హలావత్ లింగన్న, బీకేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలను రూపొందిస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం దేశ ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే దేశంలో రైతులు పండించే వివిధ రకాల పంటలు, ఆహార పదార్థాలు, ఇతర వస్తువులకు దేశీయ మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందన్నారు. విదేశాల నుంచి, ముఖ్యంగా అమెరికా నుంచి దిగుమతులు పెరిగితే దేశీయ రైతులు, ఉత్పత్తిదారులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. దేశ వ్యవసాయ రంగాన్ని విదేశీ దిగుమతులపై ఆధారపడేలా చేసే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలనే డిమాండ్ చాలా కాలంగా కొనసాగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నాయకులు విమర్శించారు. వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.




## పోరాట యోధుడు దొంతు సత్తయ్యకు ఘన నివాళి

**డోర్నకల్ విశాల భారతి:** స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు దొంతు సత్తయ్య ఆరవ వర్ధంతిని చిన్నగూడూరు మండలం గుండంరాజుపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వగ్రామంలోని దొంతు సత్తయ్య-సుశీల దంపతుల స్మారక స్థూపం వద్ద పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన దొంతు సత్తయ్య ఆశయాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమన్నారు. పేదలు, కార్మికులు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీపీఐ గ్రామ కార్యదర్శి గంజి శేషాద్రి, సీనియర్ నాయకులు కందుల వెంకటయ్యతో పాటు దొంతు సత్తయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కాకతీయ సేవాసమితి కృషి

- **సేవా కార్యక్రమాలతో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తోంది**
- **ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కోదాడ, విశాలభారతి:** సమాజ శ్రేయస్సు కోసం కోదాడ కాకతీయ సేవాసమితి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని దుర్గాపురం వైజంక్షన్ వద్ద నూతనంగా నిర్మించిన కాకతీయ సేవాసమితి కళ్యాణ మండపాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదరికంలో ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడంతో పాటు, అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించడం కాకతీయ సేవాసమితి సేవా తత్పరతకు నిదర్శనమన్నారు. కళ్యాణ మండపం ద్వారా వచ్చే ఆదాయాన్ని కులమతాలకు అతీతంగా పేద ప్రజల సంక్షేమానికి వినియోగించడం అభినందనీయమని పేర్కొన్నారు. కాకతీయ సేవాసమితి సేవా కార్యక్రమాలు రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. అనంతరం సేవాసమితి సభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు పెదనాటి వెంకటేశ్వరరావు, వేమూరి సురేష్, రావెళ్ల సీతారామయ్య, డాక్టర్ జాస్తి సుబ్బారావు, మారుతి మాధవరావు, కొత్త రాంబాబు, మందడపు అనంతరామయ్య, కాకర్ల వెంకటేశ్వరరావు, భత్తిని హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## నీళ్లపై బీఆర్ఎస్ కాంగ్రెస్ వార్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఆగస్టు 18న జరగనున్న గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశ ఎజెండా ఆధారంగా తెలంగాణ రాజకీయం మరోసారి తీవ్ర రగడకు దారితీసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కేంద్ర జలశక్తి మంత్రికి లేఖ రాస్తూ ఏపీఈఆర్ యాక్ట్ కింద జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. సీడబ్ల్యూసీ, జలశక్తి మంత్రిత్వ శాఖలు ఇదివరకే అన్ని రకాల సాంకేతిక విశ్లేషణల తర్వాత సీతారామ, కాళేశ్వరం, సమ్మక్క సాగర్ వంటి ప్రాజెక్టులకు ఇచ్చిన అనుమతులను జీఆర్ఎంబీ సమావేశంలో మళ్లీ సమీక్షించేలా ఏపీ ప్రభుత్వం అంశాలను చేర్చిందని ఆరోపించారు. ఇది రాష్ట్ర నీటి హక్కులను హరించడమేనని ఆయన గట్టిగా తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత బోర్డు ఎజెండాలో ప్రాజెక్టుల అనుమతుల సమీక్ష అంశం చేర్చడం పట్ల ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని కోరారు. ప్రాజెక్టుల రక్షణ విషయంలో ఎలాంటి రాజీ పడబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ పరిణామం రాష్ట్రంలో రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రతిపక్ష నేతలు చేస్తున్న ఈ విమర్శలు అధికార పార్టీపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. నదీ యాజమాన్య బోర్డు సమావేశానికి ముందు ఈ పరిణామాలు ఊపందుకోవడం విశేషం. హరీష్ రావు వ్యాఖ్యలపై తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర నీటి హక్కులను పరిరక్షించడంలో పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను మభ్యపెట్టడానికి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. బోర్డు సమావేశాల్లో పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఇలాంటి అభ్యంతరాలను లేవనెత్తడం కొత్తేమీ కాదని గుర్తుచేశారు. గత 12 ఏళ్లుగా ఏపీ ప్రభుత్వం ప్రతి జీఆర్ఎంబీ సమావేశంలోనూ ఇవే రకమైన అభ్యంతరాలను దాఖలు చేస్తూ వస్తోందని వివరించారు. అప్పట్లో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇవే అభ్యంతరాలు వచ్చాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే కొత్త సమస్యలు వచ్చాయనే ప్రచారంలో ఎలాంటి నిజం లేదని ఖండించారు. పొరుగు రాష్ట్రం లేవనెత్తే ప్రతి అంశానికి సరైన సాంకేతిక ఆధారాలతో గట్టి సమాధానం ఇస్తున్నామని చెప్పారు. తెలంగాణ నీటి వాటాలను ఎవరికీ తాకట్టు పెట్టే ప్రసక్తే లేదని ఆయన ధైర్యంగా ప్రకటించారు. రైతుల ప్రయోజనాలే తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయ ఆరోపణలను ప్రజలు గమనించాలని సూచించారు. వాస్తవానికి ఏపీ ప్రభుత్వం తమ రాష్ట్ర ప్రయోజనాల కోసమో లేదా ప్రాజెక్టుల విస్తరణపై అనుమానాలతోనో అభ్యంతరాలు వ్యక్తం చేయడం సుదీర్ఘకాలంగా జరుగుతున్న ప్రక్రియే. గత 12 ఏళ్లుగా బీఆర్ఎస్ పాలనలో కూడా ఇవే జీఆర్ఎంబీ ఎజెండాల్లో ఏపీ ఇవే వ్యాఖ్యలు చేర్చిందని కాంగ్రెస్ గుర్తు చేస్తోంది. అప్పట్లో కూడా ఇరు రాష్ట్రాల మధ్య ఎజెండా అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిగాయని తెలిపింది. అప్పట్లో లేని అన్యాయం ఇప్పుడు కొత్తగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాకే జరుగుతుందన్నట్లుగా బీఆర్ఎస్ చిత్రీకరించే ప్రయత్నం చేయడం కేవలం స్వచ్ఛమైన రాజకీయ ప్రచారమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. బోర్డు సమావేశాల నిర్వహణలో భాగంగా సాధారణంగా వచ్చే అజెండా అంశాలను భూతద్దంలో చూపించి లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. ఏపీ రాసే లేఖలకు, పెట్టే అభ్యంతరాలకు జీఆర్ఎంబీ ఎజెండాలో స్థానం కల్పించడం బోర్డు నిబంధనలలో భాగమేనని నిపుణులు చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో కూడా ఇవే అంశాలపై చర్చలు జరిగాయనేది నూటికి నూరుపాటూ నిజం. దీన్ని బట్టి చూస్తే కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఈ అంశాన్ని తెరపైకి తెచ్చారని స్పష్టమవుతోంది. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకుంటామని అధికార పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీ అభ్యంతరాలను తిప్పికొడుతూనే సీతారామ ఎత్తిపోతల పథకానికి జాతీయ స్థాయిలో సెంట్రల్ వాటర్ కమిషన్ టెక్నికల్ అడ్వైజరీ కమిటీ నుంచి క్లియరెన్స్ సాధించిన విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రముఖంగా ప్రస్తావించారు. ఏపీ ప్రభుత్వం కాళేశ్వరం, చిన్న కాళేశ్వరం, సమ్మక్క సాగర్, చణకకొరట, మోడికుంట వాగు వంటి ఏడు ప్రధాన ప్రాజెక్టులపై ఆక్షేపణలు తెలిపినప్పటికీ, తెలంగాణ తరపున గట్టి చట్టపరమైన వాదనలు వినిపించి ప్రాజెక్టులను కాపాడుకుంటున్నామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. బోర్డు సమావేశాల్లో ఎలాంటి ప్రతికూల నిర్ణయాలు జరగకుండా సమర్థవంతంగా అడ్డుకుంటున్నామని తెలిపారు. గతంలో పెండింగ్‌లో ఉన్న అనుమతులను సైతం తాము అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే సాధించామని చెప్పారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పునరుద్ఘాటించారు. కేవలం విమర్శలు చేయడమే తప్ప బీఆర్ఎస్ నేతలు హయాంలో సాధించిందేమీ లేదని ఎత్తిచూపేశారు. సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహనతోనే కేంద్ర సంస్థల ముందు వాదనలు వినిపిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రాజెక్టుల విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర రైతులకు భరోసా కల్పించారు. మరోవైపు బీఆర్ఎస్ హయాంలోనే రాయలసీమ ఎత్తిపోతల, పోలవరం బనాకచర్ల వంటి ప్రాజెక్టుల పనులు వేగంగా ముందుకు సాగాయని కాంగ్రెస్ ఎదురుదాడికి దిగుతోంది. అప్పట్లో ఆ ప్రాజెక్టులను ఆపడంలో నాటి ప్రభుత్వం విఫలమైందని ఆరోపణలు గుప్పిస్తున్నారు. మొత్తానికి జీఆర్ఎంబీ సాధారణ నిర్వహణ ఎజెండాలోని పాత అంశాలనే ఆసరాగా చేసుకుని ప్రభుత్వంపై తెలంగాణ ద్రోహి ముద్ర వేసేందుకు బీఆర్ఎస్ రాజకీయ వ్యూహాన్ని అమలు చేస్తుండగా, అవన్నీ బోర్డు ప్రక్రియలో భాగమేనని, ఏపీ అభ్యంతరాలను తిప్పికొట్టే బలం తమకు ఉందంటూ కాంగ్రెస్ గట్టిగానే బదులిస్తోంది.

# అడవి బిడ్డల అరణ్య రోదన




మొదటిపేజీ తరువాయి

రేషన్ సక్రమంగా అందక వారి కడుపు నిండడం లేదు. ఉపాధి హామీ పనులు నడవక బ్రతుకుదెరువు కరువైంది. ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో వసతులు లోపించాయి. గిరిజనుల సంక్షేమాన్ని కాపాడాల్సిన కీలక వ్యవస్థ నిర్వీర్యమైంది. పాలనా లోపాలతో అడవి బిడ్డల సమస్యలు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈ ప్రాంతంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. మన్ననూర్ ఐటీడీఏ కార్యాలయంలో అధికారుల కొరత దారుణంగా ఉంది. ఈ సంస్థను నడిపించాల్సిన రెగ్యులర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ లేరు. కేవలం ఇన్‌చార్జ్ పాలనతోనే నెట్టుకొస్తున్నారు. ఐటీడీఏ పరిధిలో మొత్తం 545 నాలుగో తరగతి పోస్టులు మంజూరయ్యాయి. కానీ ప్రస్తుతం కేవలం 207 మంది మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. ఏకంగా 338 పోస్టులు ఖాళీగా పడి ఉన్నాయి. సూపరింటెండెంట్, మేనేజర్ స్థాయి పదుల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షించే ఫీల్డ్ స్టాఫ్ లేరు. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ప్రభుత్వ పథకాల అమలు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. బాధ్యత గల అధికారులు లేక గిరిజనులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి ఎవరూ లేరు. చెంచు పిల్లల చదువులు ఆశ్రమ పాఠశాలల్లో అంతంతమాత్రంగానే సాగుతున్నాయి. హాస్టల్ వెల్ఫేర్ అధికారులు లేకపోవడంతో ఉపాధ్యాయులే డిప్యూటీ వార్డెన్లుగా విధులు నిర్వహిస్తున్నారు. దీనివల్ల బడులలో పాఠాలు చెప్పేవారు కరువయ్యారు. వంట మనుషులు, కాపలాదారులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా మంజూరైన పాఠశాలల్లో సియాబ్బంది నియామకాలు పూర్తి కాలేదు. ఉపాధి హామీ పథకం కింద చెంచులకు ప్రత్యేకంగా అందాల్సిన పనులు నిలిచాయి. సుమారు నాలుగేళ్లుగా ప్రత్యేక ప్రాజెక్టులు అమలు కావడం లేదు. నిత్యావసరాల పంపిణీ కూడా సక్రమంగా జరగడం లేదు. విద్యా వైద్య వసతులు లేక గిరిజన పిల్లల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. మంత్రులు ఇటీవల మన్ననూర్‌ను సందర్శించి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి ఇందిరా సౌర జల గిరి వికాస పథకాన్ని ప్రారంభించారు. అయినా క్షేత్రస్థాయి పరిస్థితులలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. గిరిజనులను మైదాన ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెంచులు అనుమానిస్తున్నారు. కొత్త పథకాలు రాకపోయినా ఉన్న వాటిని కూడా సరిగ్గా అమలు చేయడం లేదు. మన్ననూర్ ఐటీడీఏ పరిధిలో ఐదు జిల్లాలు ఉన్నాయి. ఇరవై ఆరు మండలాలు, నూటయాభై గ్రామాల పరిధిలో నాలుగు వేల ఐదు వందల చెంచు కుటుంబాలు జీవిస్తున్నాయి. పదిహేను వేల ఐదు వందల మంది చెంచులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలోని ఇతర ఐటీడీఏలలో లేని సమస్యలు మన్ననూర్‌లోనే ఎక్కువగా కనిపిస్తున్నాయి. తాగునీరు, ఆహారం, విద్య, వైద్యం అందక గిరిజన సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆఫీసు చుట్టూ తిరిగినా సంతృప్తికరమైన సమాధానం లభించడం లేదు. ప్రభుత్వ పథకాలు అందక అడవి బిడ్డలు అలమటిస్తున్నారు. తక్షణమే స్పందించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పూర్తి స్థాయి ప్రాజెక్ట్ ఆఫీసర్‌ను నియమించాలని కోరుతున్నారు. లేకపోతే తమ ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని గిరిజన సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నల్లమల చెంచుల బతుకులను మార్చాలి. నిలిచిపోయిన సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించాలి. క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి పనులను పర్యవేక్షించాలి. విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యను అందించాలి. గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆకలి కేకలను దూరం చేయాలి. అడవి బిడ్డల సంక్షేమమే ధ్యేయంగా పాలనా యంత్రాంగం పనిచేయాలి. అప్పుడే మన్ననూర్ ఐటీడీఏ ఉద్దేశం నెరవేరుతుంది. చెంచుల జీవితాల్లో నిజమైన వెలుగులు ప్రసరిస్తాయి. నిర్లక్ష్యం వీడి అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి.

# వరుణ యాగం ఒకవైపు.. నీటి గండం మరోవైపు!

మొదటిపేజీ తరువాయి

తీవ్రమైన వ్యత్యాసాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో లోటు 20 శాతంగా ఉంటే, హనుమకొండ జిల్లాలో 37 శాతానికి చేరింది. అదే సమయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏడు శాతం అధిక వర్షపాతం నమోదైంది. మొత్తంగా చూస్తే వానలు అసలు కురవలేదు అనడం కంటే, సమానంగా పడలేదు అనడమే వాస్తవం. కేవలం వర్షం పడటమే కాకుండా ఆ నీరు భూమిలోకి ఎంతవరకు ఇంకిందనేది కూడా చాలా ముఖ్యమైన విషయం. వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జల మట్టాలు క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది. కాంటింజెన్సీ ప్రణాళికల ప్రకారం చూస్తే రాష్ట్రంలో నీటి మట్టాలు పది మీటర్లకు పైగా లోతుకు వెళ్లే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూగర్భ జలాల పరిస్థితిని పరిశీలిస్తే జూన్ నెలలో తొమ్మిద మీటర్ల లోతులో ఉన్న నీరు, ఆగస్టు నాటికి 11 మీటర్లకు చేరింది. 30 శాతం లోటు ఉంటే ఏర్పడే దుస్థితిని ముందే అంచనా వేసి అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రాజెక్టుల విషయానికి వస్తే జూలై ప్రారంభంలో ప్రధాన రిజర్వాయర్లలో నీటి నిల్వలు కేవలం 12 శాతానికి పడిపోయాయి. నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై తీవ్రమైన నీటి ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. హైదరాబాద్ నగర తాగునీటి అవసరాల కోసం సింగూరు అలాగే మంజీరా రిజర్వాయర్లను పరిశీలించగా అవి డెడ్ స్టోరేజీకి చేరాయి. సింగూరులో కేవలం నాలుగు



టీఎంసీల నీరు మాత్రమే మిగిలింది. ఆ తర్వాత కాలంలో కురిసిన కొన్ని వర్షాల వల్ల ప్రాజెక్టులకు స్వల్పంగా వరద నీరు వచ్చి చేరింది. ప్రజలు తమ నమ్మకాల ప్రకారం దేవుడిని ప్రార్థించడం తప్పు కాదు. అదే సమయంలో నీటి కొరతను ఎదుర్కోవడం కోసం శాస్త్రీయమైన పద్ధతులను పాటించడం కూడా చాలా అవసరం. వర్షపు నీటిని ప్రతి ఒక్కరూ ఒడిసిపట్టే ప్రయత్నం చేయాలి. ప్రభుత్వాలు ఎంతగా వరుణ యాగం చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో నీటి సంరక్షణ చర్యలు అత్యంత కీలకం. ప్రతి నీటి చుక్కను రిజర్వాయర్లలో ఒడిసిపట్టడం మన బాధ్యత. చెరువుల పునరుద్ధరణ పనులను వేగవంతం చేసి భూగర్భ జలాలను సమర్థవంతంగా రీచార్జ్ చేయాలి. వ్యవసాయ రంగంలో నీటి వినియోగాన్ని నియంత్రించే ఆధునిక పద్ధతులను రైతులు విధిగా పాటించాలి. కరువు పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాల కోసం ప్రత్యేక ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. కేవలం దైవ ప్రార్థనల మీద మాత్రమే ఆధారపడకుండా సమగ్ర జల నిర్వహణ చాలా అవసరం. భవిష్యత్ తరాల నీటి భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. పర్యావరణాన్ని కాపాడుకుంటూ చెట్లను విరివిగా పెంచితేనే భవిష్యత్తులో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయి. నీటి వృధాను అరికట్టడం ద్వారా మాత్రమే కరువు రాకుండా కాపాడుకోగలం. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ప్రభుత్వాల జల ప్రణాళికలు పూర్తిగా విజయవంతం అవుతాయి. తెలంగాణ ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులను తట్టుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు వేగవంతం చేసింది. వరుణ యాగాలు ఒకవైపు జరుగుతుండగానే, మరోవైపు ప్రత్యామ్నాయ సాగు విధానాలపై అధికారులు చర్చిస్తున్నారు. రైతులు ఆందోళన చెందకుండా తక్కువ నీటితో పండే పంటలను సాగు చేసేలా అవగాహన కల్పిస్తున్నారు. కృష్ణా అలాగే గోదావరి పరీవాహక ప్రాంతాల్లో రాబోయే రోజుల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ప్రకృతిని గౌరవిస్తూనే నీటి వనరులను పొదుపుగా వాడటం మనందరి ప్రథమ కర్తవ్యం. ప్రార్థనలతో పాటు పట్టుదల ఉంటేనే కరువును విజయవంతంగా జయించవచ్చు. తెలంగాణ నీటి భవిష్యత్తును బంగారుమయంగా మార్చుకోవడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలి. సమష్టి కృషితో మాత్రమే మన రాష్ట్రాన్ని సుభిక్షంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుంది. కాబట్టి ప్రజలు కూడా నీటిని వృధా చేయకుండా పరిమితంగా వాడి ప్రభుత్వానికి సహకరించాలి.

# 'జైల్ భరో' నిరసన కార్యక్రమం




- కార్మిక వ్యతిరేక చట్టాల ఉపసంహరణకు డిమాండ్
- ఎండి జాంగిర్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు

**చౌటుప్పల్,విశాల భారతి**

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వర్గాల సమస్యలపై దేశవ్యాప్తంగా చేపట్టిన 'జైల్ భరో' కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్లో సోమవారం భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తోందని జహంగీర్ ఆరోపించారు. నాలుగు లేబర్ కోడులకు ఫైనల్ రూల్స్ నోటిఫై చేసిందని, దీనివల్ల తరతరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.విద్యుత్ సవరణ బిల్లు, విత్తన చట్ట సవరణలు, పని దినాన్ని 8 గంటల నుండి 12 గంటలకు పెంచే వెసులుబాటు యాజమాన్యాలకు ఇవ్వడం కార్మికులపై దాడేనని విమర్శించారు. సామాజిక భద్రత కోడ్, వృత్తి రక్షణ, ఆరోగ్య, పని పరిస్థితుల కోడుల పేరుతో భవన నిర్మాణ, హమాలీ, ట్రాన్స్‌పోర్ట్, బీడీ వంటి అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేశారని అన్నారు.కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 4 లేబర్ కోడ్లను ఉపసంహరించుకునే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయ కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాషా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులుతో పాటు చీక అలివేలు, గోశిక కరుణాకర్, చీర్క సంజీవరెడ్డి, ఆదిమూల నందీశ్వర్, చీమకళ్ళ శ్రీరాములు, జొన్న కంటి దేవయ్య, చింతల సుదర్శన్, ఆకుల ధర్మయ్య, బాతురాజు దశరథ, యాట బాలరాజు, కొంతం శ్రీనివాస్ రెడ్డి, చెరుకు లక్ష్మమ్మ, జక్కిడి అంజిరెడ్డి, యాట వెంకటేశం, తూర్పునూరు మల్లేశా, కొండ శ్రీశైలం, మీసాల శ్రీను, యాదయ్య, మల్లమ్మ, జ్యోతి, నరసింహ, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, మాంద్ర కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య స్కూల్‌లో ర్యాగింగ్

- విద్యార్థి అభిషేక్‌పై తోటి విద్యార్థుల కర్రలతో దాడి
- దాడిని కప్పిపుచ్చేందుకు మెట్ల నుంచి పడినట్లు అబద్ధాలు
- కార్పొరేట్ పాఠశాలల్లో పిల్లలకు రక్షణ కరవైందని ఆందోళన
- లక్షలు తీసుకుంటున్నా కనీస భద్రత లేదంటూ విమర్శలు
- ఘటనపై సమగ్ర విచారణ జరపాలని కోరుతున్న ప్రజలు
- బాధ్యులపై కేసులు పెట్టి స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కార్పొరేట్ పాఠశాలల వైపు తల్లిదండ్రులు భారీ ఆశలతో తమ పిల్లలను పంపిస్తున్నారు. ఉత్తమమైన విద్య అందుతుందని అలాగే ఉపాధ్యాయులు మెరుగ్గా బోధన చేస్తారని నమ్ముతున్నారు. తమ పిల్లలు ప్రయోజకులు కావాలని అప్పులు తెచ్చి మరీ ఉన్నత చదువులు చదివిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సదుపాయాలు ఉండవని భావిస్తారు. ఉపాధ్యాయులలో జవాబుదారితనం కనిపించదని కూడా గట్టిగా నమ్ముతారు. పిల్లలకు సక్రమమైన విద్య అందదని భావించి తమ స్తోమతకు మించినా సరే కార్పొరేట్ విద్యా సంస్థలను ఆశ్రయిస్తున్నారు. కానీ అక్కడి పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారుతున్నాయి. తల్లిదండ్రుల నమ్మకాన్ని కాపాడాల్సిన బాధ్యత పూర్తిగా విస్మరిస్తున్నారు. విద్యార్థులకు ఉత్తమమైన విద్య అందించడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిన యాజమాన్యాలు అత్యంత లాభాపేక్షతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. తల్లిదండ్రుల నుంచి లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరి నేడు విద్యార్థుల పాలిట పెద్ద శాపంగా మారుతుంది. పైగా ఆ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు కూడా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థులతో ఎంతో స్నేహపూర్వకంగా మెలగాల్సిన చోట చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నారు. హైదరాబాద్ నగరానికి దగ్గరలో ఉన్న దమ్మాయిగూడ ప్రాంతంలో శ్రీ చైతన్య పాఠశాలలో దారుణమైన ఘటన వెలుగు చూసింది. విద్యార్థుల మధ్య తీవ్రమైన ర్యాగింగ్ వ్యవహారం కలకలం రేపింది. ఒక పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని తోటి తోటి విద్యార్థులు కర్రలతో విచక్షణారహితంగా కొట్టారు. దారుణంగా బూటు కాళ్లతో తన్నారు. ఈ షాకింగ్ విషయం ఆ బాధితుడైన విద్యార్థి తల్లిదండ్రుల పరిశీలనలో వెలుగులోకి వచ్చింది. తోటి విద్యార్థుల ఈ పాశవిక దాడిలో తీవ్రంగా గాయపడిన అభిషేక్ అనే విద్యార్థి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరోవైపు ఈ దారుణమైన వ్యవహారాన్ని ఆసుపత్రి యాజమాన్యం మరో విధంగా చిత్రీకరించడం మొదలుపెట్టింది. అసలు నిజాలు దాచిపెట్టి ఆ విద్యార్థి మెట్లపై నుంచి పడినట్టు అబద్ధాలు చెబుతోంది. వాస్తవానికి పాఠశాలలో విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండేలాగా యాజమాన్యం ఎప్పుడూ కృషి చేయాలి. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం చక్కటి బాటలు పరచాలి. తోటి విద్యార్థుల మధ్య ఈ స్థాయిలో ర్యాగింగ్ జరిగిందంటే అది ముమ్మాటికి యాజమాన్యం వైఫల్యమే. ఉపాధ్యాయుల పర్యవేక్షణ లోపం వల్లనే ఇలాంటి అరాచకాలు నిరంతరం జరుగుతున్నాయి. ఉన్నతమైన చదువులు చెప్తారనే నమ్మకంతో శ్రీ చైతన్య పాఠశాలలో పిల్లలను చేర్పించామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీగా విపరీతమైన ఫీజులు కూడా సకాలంలో చెల్లిస్తున్నామని వాపోతున్నారు. అయినప్పటికీ ఇక్కడ చదువుతున్న మా పిల్లలకు కనీస భద్రత లేదని ఆరోపిస్తున్నారు. తోటి విద్యార్థులు ఒకరిని ఒకరు తీవ్రంగా కొట్టుకుంటుంటే పాఠశాల మేనేజ్మెంట్ ఏం చేస్తోందని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఎల్లప్పుడూ విద్యార్థులను ఉపాధ్యాయులు నిత్యం పర్యవేక్షించాలి కదా అని నిలదీస్తున్నారు. హాస్టళ్లలో లేదా పాఠశాలల్లో పిల్లలను ఎల్లప్పుడూ కనిపెట్టుకొని ఉండాల్సిన బాధ్యత పూర్తిగా యాజమాన్యానిదే అని స్పష్టం చేస్తున్నారు. ఇంతలా దాడులు చేసుకునే వరకు విషయాలు వెళ్లాయంటే ఏమనుకోవాలని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ర్యాగింగ్ అనే విష సంస్కృతి ఈ స్థాయిలో విద్యా సంస్థల్లో పెచ్చరిల్లిపోతుంటే మేనేజ్మెంట్ మాత్రం పూర్తిగా నిశ్శబ్దంగా ఉంది. మా అబ్బాయి ఆరోగ్యం పరిస్థితి చూస్తే చాలా దారుణంగా ఉందని అభిషేక్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కానీ దీనిపై విద్యా సంస్థ యాజమాన్యం ఇప్పటివరకు బాధ్యతగా స్పందించలేదు. తప్పును కప్పిపుచ్చుకోవడానికి విఫలయత్నాలు చేస్తోంది తప్ప క్షమాపణ చెప్పడం లేదు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలి. బాధ్యులైన ఉపాధ్యాయులపై వెంటనే చట్టపరమైన కేసులు నమోదు చేయాలి. కార్పొరేట్ విద్యా సంస్థల అరాచకాలకు శాశ్వతంగా ముగింపు పలకాలి. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే యాజమాన్యాల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలి. లేదంటే అమాయక విద్యార్థుల ప్రాణాలు గాల్లో కలిసిపోయే ప్రమాదం ఉంది. తల్లిదండ్రులు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను యాజమాన్యాలు పూర్తిగా ఆసరాగా చేసుకుంటున్నాయి. ఫీజుల పేరుతో దోపిడీ చేస్తూ కనీస రక్షణ కల్పించడంలో విఫలమవుతున్నాయి. పాఠశాల ఆవరణలో జరుగుతున్న ప్రతి విషయాన్ని నిశితంగా పరిశీలించాల్సిన బాధ్యత ప్రిన్సిపాల్ పై ఉంటుంది. కానీ ఇక్కడ అందరూ చోద్యం చూస్తున్నట్లు ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఇలాంటి కార్పొరేట్ పాఠశాలల తీరుపై సమగ్ర విచారణ జరిపించాలి. బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూసే బాధ్యత అధికారులపై ఉంది. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలి. విద్యార్థుల భద్రతను గాలికొదిలేస్తున్న పాఠశాలలపై ఉక్కుపాదం మోపాలి. భవిష్యత్తులో ఏ ఒక్క విద్యార్థికి ఇలాంటి దుస్థితి రాకుండా చూడాలి. చదువుల పేరుతో ప్రాణాలు తీస్తున్న యాజమాన్యాలకు తగిన గుణపాఠం చెప్పాలి. అప్పుడే సమాజంలో తల్లిదండ్రులకు నిజమైన భరోసా లభిస్తుంది.



# 73 లక్షల ఓట్లు ఔట్

**మొదటిపేజీ తరువాయి**

ఫిల్టర్ చేసి సుమారు 73,95,954 మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. ఇప్పటి వరకు 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఓవరాల్‌గా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా సాగింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ వివరాలను అధికారులకు అందించారు. సిబ్బంది ప్రతి ఇంటికి తిరిగి సమాచారం సేకరించారు. జిల్లాల వారీగా పరిశీలిస్తే డిజిటలైజేషన్ ప్రక్రియలో యాదాద్రి భువనగిరి జిల్లా 94.30 శాతంతో టాప్ పొజిషన్‌లో నిలిచింది. ఆ తర్వాత మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతం జిల్లాలు మెరుగైన పనితీరు కనబరిచాయి. ఆ తర్వాత జగిత్యాల 89.60 శాతం, కుమురం భీమ్ ఆసిఫాబాద్ ఎనభై తొమ్మిది పాయింట్ నాల్గు ఐదు శాతం నిలిచాయి. అయితే ఐటీ హబ్‌గా పేరొందిన గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మాత్రం డిజిటలైజేషన్ ఆశించిన స్థాయిలో జరగలేదు. గడువును రెండు సార్లు పొడిగించినప్పటికీ హైదరాబాద్ జిల్లా ఇరవై ఏడు లక్షల డెబ్బై నాలుగు వేల ఆరు వందల ఎనభై ఏడు ఫారాలతో యాభై ఎనిమిది పాయింట్ ఐదు ఎనిమిది శాతం అట్టడుగు స్థానంలో నిలిచింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అరవై మూడు పాయింట్ ఎనిమిది రెండు శాతం, రంగారెడ్డి జిల్లాలో అరవై నాలుగు పాయింట్ తొమ్మిది ఒకటి శాతం మాత్రమే ప్రక్రియ పూర్తయింది. అర్బన్ ఏరియాల్లో అధికారుల ఉదాసీనత కారణం. నగరవాసులు తక్కువగా స్పందించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఈ నెల పన్నెండున రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగింపుపై అధికారిక ప్రకటన చేయనున్నట్లు సమాచారం. అనంతరం ఈ నెల పదిహేడున ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేయనున్నారు. ఆ తర్వాత సరిగ్గా నెల రోజుల పాటు ప్రజల నుంచి మార్పులు, చేర్పులు, అభ్యంతరాలను స్వీకరిస్తారు. వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించి పరిష్కరించిన అనంతరం అక్టోబర్ పందొమ్మిదిన తుది ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేయనున్నారు. మీరు కూడా మీ ఓటు ఉందో లేదో ముసాయిదా జాబితా రాగానే ఒకసారి చెక్ చేసుకోవడం ఉత్తమం. ఓటర్ల జాబితాలో పేర్లు లేని వారు వెంటనే తగిన పత్రాలతో దరఖాస్తు చేసుకోవడానికి ఎన్నికల సంఘం అవకాశం కల్పిస్తోంది. ఈ ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని అధికారులు భావిస్తున్నారు. సరైన పత్రాలు సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని ప్రజలకు సూచిస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సరిచూసుకోవడం అత్యంత అవసరం. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయనున్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల భాగస్వామ్యం కూడా కీలకంగా మారింది. ఎక్కడైనా అర్హులైన ఓట్ల తొలగింపు జరిగిందా అనే కోణంలో విపక్షాలు ఆరా తీస్తున్నాయి. పొరపాట్లు ఏమైనా ఉంటే సవరించుకోవడానికి ఈ నెల రోజుల గడువు ఎంతో ఉపయోగపడుతుంది. అధికారులు కూడా ఎలాంటి తప్పులకు తావులేకుండా జాబితాను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ కసరత్తు ముమ్మరంగా సాగుతోంది. అనర్హుల తొలగింపుతో పాటు కొత్త యువ ఓటర్ల నమోదుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని ఎన్నికల అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ముసాయిదా జాబితా ప్రకటన తర్వాత వచ్చే అభ్యంతరాలను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించారు. ప్రజలు తమ సమీపంలోని పోలింగ్ కేంద్రాల్లో లేదా ఆన్‌లైన్ ద్వారా వివరాలు పరిశీలించుకోవచ్చు. స్థానిక నాయకులు కూడా ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ భారీ కసరత్తు ద్వారా ఓటరు జాబితా ప్రక్షాళన తుది దశకు చేరుకుంది. రాజకీయంగా కూడా ఈ పరిణామాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును కాపాడుకోవాలని ప్రముఖులు కోరుతున్నారు. తప్పుల తావులేని పకడ్బందీ జాబితా రూపకల్పనే లక్ష్యంగా ఎన్నికల సంఘం అడుగులు వేస్తోంది. అక్టోబర్ పందొమ్మిదిన వచ్చే తుది జాబితాపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ప్రజలు కూడా అధికారులకు సహకరించి ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరి ఓటు అత్యంత విలువైనది కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండాలి. జాబితాలో పేర్లు లేని వారు నిరాశ చెందకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచనలు అందుతున్నాయి. సమగ్రమైన వివరాలతో కూడిన ఈ తుది జాబితా భవిష్యత్తు ఎన్నికలకు దిక్సూచిగా మారనుంది. ఎలాంటి లోపాలకు తావులేకుండా పారదర్శక విధానాలను అవలంబిస్తున్నామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం పట్ల అన్ని వర్గాల నుంచి సానుకూల స్పందన వస్తోంది. దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యలకు ఈ సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని నమ్ముతున్నారు. గతంలో అనేకసార్లు నకిలీ ఓట్ల అంశంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఇప్పుడు పక్కా ప్రణాళికతో అధికారులు వాటికి చెక్ పెట్టారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డిజిటలైజేషన్ పూర్తి చేయడంతో వేగం పెరిగింది. తప్పులను గుర్తించడం సులభతరమైంది. భవిష్యత్తులో జరిగే ప్రతి ఎన్నిక నిష్పక్షపాతంగా జరుగుతుందనే భరోసా కలుగుతోంది. సామాన్యులకు సైతం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ప్రజాస్వామ్య ఫలాలు పూర్తిగా అందుతాయి. ఈ బృహత్తర యజ్ఞంలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలి. ఎన్నికల సంఘం చేపట్టిన చర్యలు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తుది జాబితా ప్రచురణ కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# పాంచజన్య సంకల్ప సభ ఫిక్స్ !

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయ రంగంలో మరో సంచలన ఘట్టానికి నిజామాబాద్ నగరం వేదిక కానుంది. ఆగస్టు 26వ తేదీన ప్రతిష్టాత్మకమైన పాంచజన్య సంకల్ప సభను నిర్వహించాలని నిర్ణయించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ గ్రౌండ్ ఈ భారీ బహిరంగ సభకు వేదికగా మారుతుంది. తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా సాగనుంది. ఈ సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సర్వసన్నద్ధం అవుతున్నాయి. నిర్దేశిత తేదీన మధ్యాహ్నం సరిగ్గా 3 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాల నేపథ్యంలో ఈ సభ ప్రాధాన్యం సంతరించుకుంది. ఉద్యమ స్ఫూర్తిని రగిలించే లక్ష్యంతో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంటోంది. వేలాదిగా కార్యకర్తలు అభిమానులు ఈ సభకు తరలివచ్చే అవకాశం ఉంది. ఈ మహోన్నత సభ నిర్వహణ బాధ్యతలను పార్టీ నాయకత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తెలంగాణ రక్షణ సేన పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయడంలో పార్టీ చీఫ్ కవిత కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆమె ఆదేశాల మేరకు సభ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఆమె స్పష్టం చేశారు. స్థానిక ప్రజలలో ఉద్యమ భావాలను నూతన ఉత్సాహంతో నింపడమే ఈ సభ ముఖ్య ఉద్దేశం. నిజామాబాద్ గడ్డపై నుంచి గులాబీ శ్రేణులు శక్తిని చాటాలని భావిస్తున్నాయి. అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సభను విజయవంతం చేయాలని నాయకులు ప్రణాళికలు రచిస్తున్నారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ సమర్థవంతమైన నిర్వహణ కొరకు ప్రత్యేక పర్యవేక్షకులను నియమించారు. టీఆర్ఎస్ కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జ్ అయిన డాక్టర్ రఘును కల్వకుంట్ల కవిత సభ పర్యవేక్షకులుగా అధికారికంగా నియమించారు. డాక్టర్ రఘు తన అనుభవంతో సభ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా నాయకులకు బాధ్యతలు అప్పగించి సమన్వయం చేస్తున్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పిస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ వాహనాల పార్కింగ్ తాగునీరు వంటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పర్యవేక్షకులు డాక్టర్ రఘు నిరంతరం శ్రేణులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రతి చిన్న అంశాన్ని పరిశీలిస్తూ ఎలాంటి లోపాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నిజామాబాద్ కలెక్టరేట్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. భారీ బహిరంగ సభకు తగినట్లుగా వేదికల నిర్మాణం జరుగుతోంది. ప్రజలు సులభంగా కూర్చునేందుకు వీలుగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రచార కార్యక్రమాలను కూడా హోరెత్తిస్తున్నారు. కరపత్రాలు వాల్ పోస్టర్లు సాగర్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నారు. గ్రామాల వారీగా ప్రజలను ఆకర్షించేందుకు నాయకులు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రక్షణ సేన ఆశయాలను పాంచజన్య సంకల్ప సభ ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్యకర్తల్లో ఉత్సాహం నింపేలా ప్రముఖ నాయకుల ప్రసంగాలు ఉంటాయి. సభ విజయవంతం కావడం ద్వారా ప్రత్యర్థులకు బలమైన సందేశం ఇవ్వాలని గులాబీ దళం వ్యూహరచన చేస్తోంది. ఆగస్టు 26వ తేదీన జరిగే ఈ సభ తెలంగాణ రాజకీయాల్లో ఒక మైలురాయిగా నిలవనుంది. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఈ సభ ఉండబోతోంది. ఉద్యమ కాలం నాటి స్ఫూర్తిని మళ్లీ గుర్తు చేసేలా నాయకులు ప్రసంగాలు సిద్ధం చేస్తున్నారు.



# అక్కడ దోస్తీ.. ఇక్కడ కుస్తీ!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో రాజకీయ పార్టీల మధ్య పొత్తుల అంశం అత్యంత చర్చనీయాంశంగా మారింది. కేంద్ర స్థాయిలోనూ ఆంధ్రప్రదేశ్‌లోనూ అధికారంలో భాగస్వామిగా ఉన్న భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీలు తెలంగాణలో మాత్రం భిన్నమైన వైఖరిని ప్రదర్శిస్తున్నాయి. గతంలో జరిగిన ఎన్నికల సమయంలోనూ ఈ రెండు పార్టీల మధ్య పొత్తు చర్చలు ప్రారంభమై చివరికి ఎలాంటి ఫలితం ఇవ్వకుండానే ముగిశాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా ఆ రెండు పార్టీల మధ్య తీవ్రమైన భేదాభిప్రాయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తెలంగాణ గడ్డపై జనసేనతో కలిసి ముందుకు వెళ్లడం వల్ల తమ పార్టీకి ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువగా జరుగుతుందని బీజేపీ రాష్ట్ర నాయకత్వం గట్టిగా భావిస్తున్నది. ఇదే విషయాన్ని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఇప్పటికే ఢిల్లీలోని తమ పార్టీ హైకమాండ్‌కు స్పష్టంగా తేల్చిచెప్పారు. దీంతో రాబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు విడివిడిగా పోటీ చేస్తాయా లేక చివరి నిమిషంలో కలుస్తాయా అనే దానిపై తీవ్రమైన చర్చ జరుగుతున్నది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ గతంలో వ్యవహరించిన తీరు అలాగే ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు తెలంగాణలో తీవ్ర వ్యతిరేకతకు ప్రధాన కారణమయ్యాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇక్కడ రాజకీయంగా బలపడాలని జనసేన ప్రయత్నిస్తున్నప్పటికీ, ఆ పార్టీకి స్థానికంగా తగినంత బలమైన సంస్థాగత నిర్మాణం ఇంకా లేదనే చెప్పాలి. ముఖ్యంగా పవన్ కల్యాణ్ ఇటీవల చేసిన కొన్ని వ్యాఖ్యలు స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీశాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ పవన్‌పై రాజకీయంగా ఎదురుదాడికి దిగారు. ఇలాంటి వాతావరణంలో జనసేనతో పొత్తు పెట్టుకుంటే బీజేపీకి అదనంగా ఓట్లు రాకపోగా, ఉన్న కొద్దిపాటి ఓటు బ్యాంకు కూడా దెబ్బతింటుందని కమలం నాయకులు గట్టిగా లెక్కిస్తున్నారు. జాతీయ స్థాయి నాయకుల ఆలోచనలు ఎలా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర నాయకులు మాత్రం జనసేనతో ఎలాంటి సంబంధం వద్దని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనితో బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్ రావు తాము ఒంటరిగానే పోటీ చేస్తామని అధికారికంగా ప్రకటించగా, జనసేన నేత శంకర్ గౌడ్ కూడా అదే బాటలో నడుస్తామని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీతో కలిసి అధికారంలో ఉన్న జనసేన పార్టీ, హైదరాబాద్ నగర శివారు ప్రాంతాలలో భారీగా ఉన్న సెటిలర్ల ఓట్లను పూర్తిగా రాబట్టుకోవాలని వ్యూహం పన్నింది. బీజేపీతో కలిసి పోటీ చేయడం ద్వారా తమకు మరింత రాజకీయ బలం చేకూరుతుందని ఆ పార్టీ భావించింది. అయితే ఈ రాజకీయ వ్యూహాన్ని ముందుగానే పసిగట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెటిలర్ ఓటర్లను ఆకట్టుకునేందుకు అనేక రకమైన ప్రత్యేక వ్యూహాలను అమలు చేశారు. నగరంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించడం, కమ్మ సంఘం ప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగించడం వంటి చర్యలు జనసేన వ్యూహాలకు గండి కొట్టాయి. గతంలో వైఎస్సార్ హయాం మినహా మిగతా కాలంలో హైదరాబాద్ శివారు ప్రాంతాలు యాంటీ కాంగ్రెస్‌గానే ఉంటూ వచ్చాయి. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి వ్యూహాత్మక అడుగుల కారణంగా ఆ సమీకరణాలు మారుతున్నట్లు కనిపిస్తున్నాయి. సెటిలర్ ఓటర్లను తమ వైపు తిప్పుకోవడానికి కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన ప్రయత్నాలు చేస్తుండటంతో, జనసేన ఆశించిన ఫలితాలు దక్కడం కష్టంగా మారింది. తెలంగాణలో జనసేనకు తగినంత బలమైన కేడర్ లేకపోవడం వల్ల ఆ పార్టీ గతంలో బీజేపీతో పొత్తు కోసం తీవ్రంగా ప్రయత్నించింది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తిగా వ్యతిరేకంగా మారుతుండటంతో ఆ పార్టీ ఒంటరి పోటీ వైపు అడుగులు వేయాల్సి వచ్చింది. ఈ పరిణామాల కారణంగా జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఓట్లు భారీగా చీలిపోయే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, జనసేన పార్టీల మధ్య ఓట్లు చీలిపోవడం వల్ల ఏ పార్టీకి ఎంతవరకు లాభం చేకూరుతుందనేది ప్రస్తుతం అంతుచిక్కని ప్రశ్నగా మారింది. తెలంగాణలో బీజేపీ తనను తాను ఒక బలమైన ప్రాంతీయ ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఈ నేపథ్యంలో జనసేనతో పొత్తు పెట్టుకుంటే సొంత బలం లేకనే వేరే పార్టీలపై ఆధారపడుతున్నారనే అపవాదు మూటగట్టుకోవాల్సి వస్తుందని కమలనాథులు ఆందోళన చెందుతున్నారు. రాజకీయ ప్రత్యర్థులకు ఇది ఒక బలమైన అస్త్రంగా మారుతుందని భావించి, వారు ఈ పొత్తును పూర్తిగా పక్కన పెట్టాలని నిర్ణయించుకున్నారు. బీజేపీ తెలంగాణ నాయకులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనే కాకుండా భవిష్యత్తులో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే విధానాన్ని కొనసాగించాలని పట్టుదలగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల ప్రభావం తెలంగాణపై పడకుండా చూసుకోవాలని వారు జాతీయ నాయకత్వానికి స్పష్టమైన సంకేతాలు పంపించారు. స్థానిక ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ముందుకు వెళ్లడమే పార్టీకి దీర్ఘకాలికంగా ప్రయోజనకరంగా ఉంటుందని కమలం నేతలు భావిస్తున్నారు. జనసేన నాయకులు సైతం తమ పార్టీ సత్తా చాటేందుకు ఒంటరి పోరే శరణ్యమని భావిస్తూ జిల్లాల వారీగా సన్నాహాలు మొదలుపెట్టారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో జనసేనకు కొంతవరకు పట్టు ఉన్నప్పటికీ అది విజయాలు సాధించే స్థాయికి ఇంకా చేరలేదు. అయినప్పటికీ యువతలో ఉన్న ఆకర్షణను నమ్ముకుని ఒంటరిగా బరిలోకి దిగాలని ఆ పార్టీ నాయకులు గట్టి నిర్ణయానికి వచ్చారు. ఈ పరిణామాలన్నీ గమనిస్తుంటే రాబోయే ఎన్నికల్లో త్రిముఖ లేదా చతుర్ముఖ పోరు తథ్యమని స్పష్టమైపోతున్నది. రాజకీయంగా విపరీతమైన ఉత్కంఠను రేకెత్తిస్తున్న ఈ పొత్తుల ప్రహసనానికి జీహెచ్ఎంసీ ఎన్నికల అధికారిక నోటిఫికేషన్ విడుదలయ్యే సమయానికి పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇరు పార్టీల మధ్య అంతర్గతంగా నడుస్తున్న ఈ చర్చలు చివరికి ఎలాంటి సంచలన మార్పులకు దారితీస్తాయో వేచి చూడాలి. ఏది ఏమైనప్పటికీ తెలంగాణ రాజకీయ ముఖచిత్రం వేగంగా మారుతున్నది. ఓటర్ల నాడిని పట్టుకోవడానికి అన్ని ప్రధాన పార్టీలు విభిన్నమైన వ్యూహాలతో ముందుకు సాగుతున్నాయి. స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీలు చేస్తున్న ఈ ప్రయత్నాలు రానున్న కాలంలో మరింత రసవత్తరంగా మారనున్నాయి. ప్రజల ఆశీస్సులు ఎవరికి దక్కుతాయి, ఏ పార్టీ వ్యూహం సఫలమవుతుంది అనేది ఎన్నికల ఫలితాలు మాత్రమే నిర్ణయించగలవు. అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకున్న ఈ తరుణంలో నగర ప్రజల తీర్పు ఎలా ఉండబోతున్నదనేది రాజకీయ వర్గాల్లో తీవ్రమైన ఆసక్తిని రేకెత్తిస్తున్న ప్రధాన అంశంగా మారింది.



# ఫోర్‌లైన్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి

- సామాజిక మర్రి నిరంజన్ రెడ్డి
- సామాజిక ఇబ్రహీంపట్నం చౌరస్తాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఘన స్వాగతం



**విశాల భారతి ఇబ్రహీంపట్నం ;** నాగార్జునసాగర్‌లో నిర్వహిస్తున్న వరుణయాగానికి బయలుదేరిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం చౌరస్తాలో మర్రి నిరంజన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం చౌరస్తా వద్ద మంత్రిని కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు ముఖ్యమైన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం (ఖానాపూర్ గేట్) నుంచి గురునానక్ కాలేజీ మీదుగా మాల్ వరకు సెంట్రల్ లైటింగ్, డివైడర్‌తో కూడిన ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మర్రి నిరంజన్ రెడ్డి , ఇబ్రహీంపట్నం ఏసీపీ కె.పి.వి. రాజు మంత్రి ని కోరారు. ఈ రహదారి ద్వారా ప్రతిరోజూ వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు, కూలీలు తదితర వేలాది మంది హైదరాబాద్ వైపు ప్రయాణిస్తుండటంతో రహదారిపై ట్రాఫిక్ రద్దీ రోజు రోజుకూ పెరుగుతోందని, అదే సమయంలో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నిన్న తక్కలపల్లి వార్డు మెంబర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఫోర్‌లైన్ రోడ్డు పనులను సెంట్రల్ లైటింగ్‌తో కలిపి తక్షణమే ప్రారంభించాల్సిన అవసరం ఉందని మర్రి నిరంజన్ రెడ్డి కోరారు.అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం (Mid Day Meal) కార్మికులు, వంట సిబ్బందికి గ్యాస్ సిలిండర్లు అందించాలని కోరారు. దీనిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి గ్యాస్ సిలిండర్లు అందించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధి కోసం హెచ్ ఏ ఎం పథకం ద్వారా నిధులు కేటాయించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజల తరపున మర్రి నిరంజన్ రెడ్డి గారు హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ , ఇతర ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అతివేగ లారీ ఢీకొని మహిళకు గాయాలు



**డోర్నకల్, విశాల భారతి:** మండలంలోని కొత్తతండ సమీపంలో సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. అజాగ్రత్తగా, అతివేగంగా నడుపుతున్న లారీ రోడ్డుపక్కన ఉన్న బానోత్ బుల్లి (45)ని ఢీకొట్టడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. ప్రమాదాన్ని గమనించిన చల్లమల్ల నరేష్ లారీని ఆపేందుకు ప్రయత్నించగా ఆయనకూ గాయాలయ్యాయి. ప్రమాదం అనంతరం లారీ డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా వెళ్లిపోయాడు. లారీ నంబరు GJ36V4993 కాగా, డ్రైవర్‌ను చావడ రవికుమార్‌గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై నర్సింహులపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేవరుప్పులలో 7 ట్రాక్టర్ల ఇసుక డంపులు సీజ్

**రేపు ఇసుక వేలం – తహసీల్దార్ మహమ్మద్ అశ్వక్**

**దేవరుప్పుల విశాల భారతి ;** తహసీల్దార్ మహమ్మద్ అశ్వక్ ఆదేశాల మేరకు దేవరుప్పుల రెవెన్యూ గ్రామాల పరిధిలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులపై రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. సోమవారం మధ్యాహ్నం తనిఖీలు నిర్వహించి 7 ట్రాక్టర్ల ఇసుక డంపులను గుర్తించి సీజ్ చేశారు. సీజ్ చేసిన ఇసుకను మంగళవారం ఉదయం 11:30 గంటలకు బహిరంగ వేలం వేయనున్నట్లు తహసీల్దార్ మహమ్మద్ అశ్వక్ తెలిపారు. ఇసుక అవసరమైన వారు వేలంలో పాల్గొని నిబంధనల మేరకు ఇసుకను దక్కించుకోవాలని ఆయన కోరారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**విశాల భారతి గూడూరు ;** సోమవారం ఉదయం సుమారు 10:00 గంటల సమయంలో గూడూరు మండలం పొనుగోడు గ్రామానికి చెందిన భానోత్ బోయిన, తండ్రి తుల్చ, వయస్సు సుమారు 66 సంవత్సరాలు అను వ్యక్తి తన ఇంట్లో ఫ్యాన్‌కు తాడుతో ఉరివేసుకొని మృతి చెందినాడు. మృతుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో పాటు మానసిక స్థితి సరిగా లేక ఇబ్బంది పడుతున్నాడని, కుటుంబ సభ్యులు పలుమార్లు ఆసుపత్రిలో చికిత్స చేయించినప్పటికీ ఆరోగ్యంలో మెరుగుదల కనిపించలేదని మృతుని కుమారుడు భానోత్ హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు వ్యవసాయ పనులకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని చూసి మృతుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుని మరణంపై తమకు ఎలాంటి అనుమానం లేదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మృతుడి కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది. కేసు దర్యాప్తు కొనసాగుతున్నది.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా విశాల భారతి;** నిజామాబాద్, ఆగస్టు 10 : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ సీళ్లను, పోలీసు బందోబస్తును పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా ర్యాలీ, రాస్తారోకో



**మరిపెడ, విశాల భారతి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రంలో సోమవారం భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అల్వాల వీరయ్య, గుండగాని మధుసూదన్, లచ్చన్న మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, యూనివర్సిటీల్లో మౌలిక వసతులు, సిబ్బంది కొరతను తీర్చాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ ప్రజా, కార్మిక, రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శిగా షేక్ సైదా



**కోదాడ, విశాలభారతి:** బీసీ యువజన సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా గణపవరం గ్రామానికి చెందిన షేక్ సైదాను నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్‌కుమార్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం షేక్ సైదాకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన షేక్ సైదా మాట్లాడుతూ, యువకులను సంఘటితం చేసి సూర్యాపేట జిల్లాలో బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాస్ నాయుడు, బీసీ సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్కారావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పంట మార్పిడితో అధిక ఆదాయం పొందాలి

- భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలు, నీటి కుంటలు ఏర్పాటు చేయాలి: పీడీ సన్యాసయ్య



**కోదాడ, విశాల భారతి:** మహిళా రైతులు వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని, పంట మార్పిడి విధానాన్ని పాటించాలని అధికారులు సూచించారు. తక్కువ పెట్టుబడితో ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని తెలిపారు. కోదాడ మండలంలోని మసోఖరి సమాఖ్య కార్యాలయంలో సోమవారం “మహిళా రైతులతో మాట.. పంట మార్పిడికి బాట” కార్యక్రమం నిర్వహించారు. పీడీ (డీఆర్‌డీఏ) సన్యాసయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహిళా రైతులకు పంటల సాగు, భూసార పరిరక్షణ, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై అవగాహన కల్పించారు. భూగర్భ జలాల పరిరక్షణకు ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని, వ్యవసాయ భూముల్లో నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవాలని లో సూచించారు. పండ్ల తోటల సాగు, చేపల పెంపకం వంటి అనుబంధ రంగాల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.కార్యక్రమంలో పీఓ రాంబాబు, డీపీఎం లక్ష్మీనారాయణ, ఏపీఎం పాఠం వెంకటేశం, దుండల సైదా, ఆర్. వెంకన్న, డీఆర్‌డీఏ సిబ్బంది, సీసీలు, వీఓఏలు, గ్రామ సంఘాల కార్యవర్గ సభ్యులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలి

- గ్రామాల్లో నిఘా మరింత పటిష్టం చేయాలి
- గంజాయి, గుడుంబా, పేకాట, మట్కాపై ఉక్కుపాదం
- బాధితులతో గౌరవంగా వ్యవహరించాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**ఆదిలాబాద్, విశాలభారతి:** పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశించారు. సోమవారం బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలతో పాటు ఆవరణలోని వాహనాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వీపీఓ విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తూ గ్రామాలను తరచూ సందర్శించాలని సూచించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సమాచార వ్యవస్థను బలోపేతం చేసి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. గంజాయి, మాదకద్రవ్యాలు, గుడుంబా, పేకాట, మట్కా వంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, పెండెన్సీ లేకుండా చూడాలని సూచించారు. సాయంత్రం వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు చేపట్టడంతో పాటు నకిలీ నంబర్ ప్లేట్లతో తిరిగే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.స్టేషన్‌కు వచ్చే బాధితులతో గౌరవంగా వ్యవహరించి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. విధుల్లో జవాబుదారీతనం, క్రమశిక్షణ, నిబద్ధత తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, బోథ్ సీఐ డి. గురుస్వామి, ఎస్ఐ డి. రమేష్తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకున్న సీఎంఆర్ఎఫ్



- బాల్య తండాలో ఐదుగురు పేదలకు రూ.1.31 లక్షల ఆర్థిక సాయం

**మరిపెడ ,విశాల భారతి:** వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలిచింది. మరిపెడ మండలం బాల్య తండా గ్రామపంచాయతీకి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు మంజూరైన రూ.1.31 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్ అందజేశారు.పేదలు, రైతులు, నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని విజయ్ నాయక్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ చొరవతో అత్యవసర వైద్య చికిత్స కోసం బాధితులకు ఆర్థిక సాయం మంజూరైందన్నారు. ఆపద సమయంలో ప్రభుత్వం అందిస్తున్న సహాయం పేద కుటుంబాలకు ఎంతో భరోసానిస్తోందని పేర్కొన్నారు.

**లబ్ధిదారుల వివరాలు**

బానోతు రవి (తండ్రి కమ్లు) - రూ.28,000
బానోతు సత్తెమ్మ (భర్త హేలు) - రూ.60,000
జరుపుల పూర్ణ (భర్త సతీష్) - రూ.14,500
జరుపుల నీల (భర్త దామ్లు) - రూ.14,000
జరుపుల భూమిక (భర్త లింగ) - రూ.15,000

మొత్తం రూ.1,31,500 సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందింది.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, మరిపెడ మండల కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ వద్దకే వచ్చి చెక్కులు అందించిన జరుపుల విజయ్ నాయక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు.ఈ కార్యక్రమంలో మరిపెడ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి, మాజీ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్, పాల్గొన్నారు.

## సంయుక్త కిసాన్ మోర్చా జైలు భరోకు పీడీఎస్‌యూ మద్దతు

**అణచివేతలతో ఉద్యమాలను ఆపలేరు: పుల్లూరి సింహాద్రి**

**సూర్యాపేట, విశాలభారతి:** అణచివేతలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన జైలు భరో కార్యక్రమానికి పీడీఎస్‌యూ సూర్యాపేట జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పీడీఎస్‌యూ నాయకులు పాల్గొని రైతాంగ, కార్మిక పోరాటాలకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, జిల్లా ఉపాధ్యక్షుడు రాఖీతో పాటు పలువురు జిల్లా నాయకులను పోలీసులు అరెస్టు చేసి సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నాయకుల అరెస్టును పీడీఎస్‌యూ నాయకులు తీవ్రంగా ఖండించారు. రైతాంగ, కార్మిక, ప్రజా సమస్యలపై జరుగుతున్న పోరాటాలను అణచివేత చర్యలతో అడ్డుకోలేరని వారు స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి



**ఆర్మూర్ ,విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ ని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సూచించారు. సోమవారం ఆర్మూర్ లోని పివిఆర్ భవన్ లో నందిపేట్ పార్టీ అధ్యక్షులు దూద వెంకటేష్ వినయ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ స్థితిగతులను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడిని వినయ్ రెడ్డి శా లువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం తొలి అధ్యక్షుడుగా పండ్ల బండి సైదులు ముదిరాజ్



బట్లకాల్వ గ్రామ ముదిరాజ్ కుల సంఘం తొలి సారిగా నూతన కమిటీని* సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొలి కమిటీ అధ్యక్షుడిగా జిట్టగోని సైదులు ముదిరాజ్ (పండ్ల బండి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడు జిట్టగోని మారయ్య ముదిరాజ్, కార్యదర్శి కట్ట హరికృష్ణ ముదిరాజ్, కోశాధికారి నారగోని జగన్ ముదిరాజ్, సహాయ కార్యదర్శి నారగోని కిరణ్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు కట్ట యాదయ్య ముదిరాజ్, జిట్టగోని రాములు ముదిరాజ్, నారగోని లక్ష్మయ్య ముదిరాజ్, తేలుకుంట్ల యాదయ్య ముదిరాజ్ తో పాటు మరికొంత మంది కార్యవర్గ సభ్యులు గా ఎన్నుకున్నట్టు కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్మికులకు అభినందనలు




**కోదాడ, విశాలభారతి:** కోదాడలో సోమవారం నిర్వహించిన జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మునగాల మండలం భవన నిర్మాణ కార్మికులకు జిల్లా కమిటీ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గంట వెంకటేశ్వర్లు, కోల ఆంజనేయులు, మండల కమిటీ అధ్యక్షుడు ఎస్‌కే దస్తగిరి, కార్యదర్శి అలీ నాగరాజు, కోశాధికారి మామిడి నాగేంద్రబాబు, కలకవ గ్రామ అధ్యక్షుడు పనస చిన్నశీను, నేలమర్రి గ్రామ అధ్యక్షుడు రాంపంగు వెంకన్న, తాడ్వాయి గ్రామ అధ్యక్షుడు బాల ఉపేందర్, గణపవరం గ్రామ అధ్యక్షుడు పగిళ్ల సైదులు, నర్సింహులగూడెం గ్రామ అధ్యక్షుడు గొల్లపూడి నరసయ్య, రేపాల గ్రామ అధ్యక్షుడు రావులపెంట వెంకటేశ్వర్లు, ఆకుపాముల గ్రామ అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా, మండల కమిటీ నాయకులు మాట్లాడుతూ, జైలు భరో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికునికి జిల్లా కమిటీ, మండల కమిటీ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాదిగ సంఘాల నాయకులు



**మునగాల, విశాల భారతి:** మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆకుపాముల గ్రామానికి చెందిన గౌరారపు లింగయ్య, గౌరారపు యలమంద కుటుంబ సభ్యులను మాదిగ మహిళా సమైక్య, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు పరామర్శించారు. మృతుల భార్య, పిల్లలను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాదిగ మహిళా సమైక్య జాతీయ అధ్యక్షురాలు నంబూరి తబిత మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ ఏపూరి రాజు మాదిగ, కోర్ కమిటీ చైర్మన్ చౌటుపల్లి విజయ మాదిగ, నక్షత్ర మాదిగ, ఆలపాటి కరుణా మాదిగ, శిరీష దక్కలి, యుద్ధనపూడి జ్యోతి మాదిగతో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎస్సీ ఉపకులాల ప్రజలు, పేద వర్గాల సమస్యల పరిష్కారానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. మృతుల పిల్లల ఉన్నత విద్యకు, కుటుంబానికి అండగా నిలిచి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను కోరారు.

## ఆర్టీసీ విలీన ఫలాలు ఉండాలి

**కానీ అందకుండానే రిటైర్ అవుతున్న కార్మికులు.**

**తెలంగాణ ఆర్టీసీ బహుజన కార్మిక యూనియన్ ప్రధాన కార్యదర్శి కత్తుల యాదయ్య.**



**ముషీరాబాద్, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆర్టీసీ విలీన ఫలాలు అందకుండానే ప్రతి నెల 200 నుండి 300 వరకు కార్మికులు ఉద్యోగులు రిటైర్ అవుతున్నారని తెలంగాణ ఆర్టీసీ బహుజన కార్మిక యూనియన్ ప్రధాన కార్యదర్శి కత్తుల యాదయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అసంతృప్తితో రిటైర్డ్ అవుతున్న కార్మికులను ఉద్యోగులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అప్పాయింటెడ్ డే ని ప్రకటించాలని కోరారు. ఈ మేరకు సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన కార్మిక యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం కొమురెల్లి రాజిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యాదయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కార్మికులు మొదట విలీనం కావాలని కోరుకుంటున్నారని విలీన కమిటీలో అన్ని యూనియన్లకు ప్రాతినిధ్యం కల్పించి విధి విధానాల నివేదిక త్వరలో వచ్చే విధంగా చూడాలని కోరారు. అలానే రిటైర్డ్ అయినా వేలాదిమంది కార్మికులు ఉద్యోగులకు రావలసిన వేతన సవరణ బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం బస్సు భవన్ లో ఆర్టీసీ ఎండి ని కలిసి ఆర్టీసీ కార్మికులు ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో సాయి రెడ్డి, బుద్ధ విశాల్, యాదయ్య, రామకృష్ణ, వినాయక్ రెడ్డి, సివి రావు, పరశు రాములు, కే టి రెడ్డి, ముని రాములు, హుస్సేన్, జి రాములు, దశరథ్, చైతన్య పాల్గొన్నారు.

## భక్తులకు మెరుగైన సేవలే లక్ష్యం

- **యాదాద్రి దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా ఈశ్వరమ్మ యాదవ్**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా తనను నియమించడం పట్ల శ్రీమతి పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ దేవస్థానం అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పాలకమండలిలో సభ్యురాలిగా అవకాశం కల్పించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానన్నారు. అదే సమయంలో ఇది ఎంతో బాధ్యతతో కూడుకున్న పదవిగా గుర్తిస్తున్నానని తెలిపారు. దేశం నలుమూలల నుంచి యాదాద్రి క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాల కల్పనకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. దేవస్థానం అభివృద్ధి, భక్తుల సమస్యల పరిష్కారం, ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతుల కల్పనకు పాలకమండలి సభ్యురాలిగా తన వంతు కృషి చేస్తానని ఈశ్వరమ్మ యాదవ్ తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈశ్వరమ్మ యాదవ్‌ను బీసీవై పార్టీ వ్యవస్థాపకులు బోడ రామచంద్ర యాదవ్, మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచబోయిన సురేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈశ్వరమ్మ యాదవ్‌కు అభినందనలు తెలిపారు.

## రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగుల పాత్ర కీలకం

- **వాట్సాప్ స్టేటస్‌లతో తమ ప్రాధాన్యతను చాటుకుంటున్న ఉద్యోగులు**
- **కీసర ఆర్డీఓ కార్యాలయంలో పని చేసే ఉపేందర్ వాట్సప్ స్టేటస్**



**కీసర,విశాల భారతి :** రాష్ట్ర పరిపాలనలో రెవెన్యూ శాఖ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమంటూ పలువురు రెవెన్యూ ఉద్యోగులు సోషల్ మీడియా వేదికగా వాట్సాప్ స్టేటస్‌లు పెట్టుకుంటున్నారు.భూముల వ్యవహారాలు,రెవెన్యూ రికార్డుల నిర్వహణ,సర్వేలు,వివిధ ధ్రువపత్రాల జారీతో పాటు ప్రభుత్వ భూముల పరిరక్షణ వంటి అనేక కీలక బాధ్యతలను రెవెన్యూ శాఖ నిర్వహిస్తోంది.సోమవారం కీసర ఆర్డీఓ కార్యాలయంలో పని చేసే ఉద్యోగి ఉపేందర్ రెవెన్యూ ఉద్యోగుల పాత్ర రాష్ట్రంలో కీలకం అంటూ తన వాట్సప్ స్టేటస్ పెట్టుకున్నాడు. ఈది చూసిన కొందరు నెటిజన్లు రాష్ట్రంలో ప్రతి ఉద్యోగి పాత్ర కీలకమే అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.ఈ నేపథ్యంలో తమ శాఖ ప్రాధాన్యతను వివరిస్తూ కొందరు ఉద్యోగులు "రాష్ట్ర పరిపాలనలో రెవెన్యూ ఉద్యోగుల పాత్ర కీలకం" అంటూ వాట్సాప్ స్టేటస్‌ల ద్వారా సందేశాలు పెడుతున్నారు.దీంతో ఈ అంశం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.అయితే శాఖకు ఉన్న ప్రాధాన్యతకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత కూడా ఉద్యోగులపై ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. భూములకు సంబంధించిన సమస్యలు, ధ్రువపత్రాలు, రికార్డుల సవరణలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ వంటి అంశాల్లో ప్రజలకు వేగంగా, పారదర్శకంగా సేవలు అందించాలని కోరుతున్నారు.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య రెవెన్యూ అధికారులు, సిబ్బంది కీలక వారధిగా వ్యవహరిస్తారని అధికారికంగా కూడా రెవెన్యూ శాఖ పేర్కొంటోంది."పాత్ర కీలకమే.. ప్రజా సేవ మరింత కీలకం" అనే అభిప్రాయం ప్రజల నుంచి వ్యక్తమవుతోంది.

## కాటేదాన్ గణేష్ నగర్‌లో ఘనంగా బంగారు మైసమ్మ బోనాల తొట్టెల ఊరేగింపు

- **పాల్గొన్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ – భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు**



**రాజేంద్రనగర్, విశాల భారతి:** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని కాటేదాన్ గణేష్ నగర్‌లో ఆషాఢ బోనాల సందర్భంగా బంగారు మైసమ్మ దేవాలయంలో తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ హాజరై భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీతో ఆ ప్రాంతం కళకళలాడింది. సంప్రదాయ వేషధారణలో మహిళలు బోనాలు సమర్పించగా, యువకులు తొట్టెలతో ఊరేగింపులో పాల్గొని ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. డప్పుల మేళాలు, కళా ప్రదర్శనలు, నృత్యాలతో ఊరేగింపు ఆకట్టుకుంది. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ఆషాఢ మాసంలో జరిగే బోనాల పండుగ తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఇలాంటి పండుగలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీ వాసులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## మద్యం మత్తులో డ్రైవింగ్ – అమాయకుడి ప్రాణం బలి

**ప్రమాదం తర్వాత సహాయం చేయకుండా వాహనం లాక్ చేసి పరార్ – నలుగురు అరెస్ట్**



**రాజేంద్రనగర్, విశాల భారతి : నార్సింగి సైబరాబాద్:** మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఒక నిరపరాధ వ్యక్తి ప్రాణాన్ని బలి తీసుకున్న ఘటన నార్సింగి పోలీస్ పరిధిలో చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన తర్వాత గాయపడిన వ్యక్తికి సహాయం చేయకుండా వాహనాన్ని లాక్ చేసి పారిపోయిన నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, 09/10.08.2026 మధ్య రాత్రి A1 నుండి A4 వరకు నిందితులు మద్యం సేవించి TS 07 JS 0407 నంబర్ గల XUV 300 కారులో లంగర్‌హౌజ్ వైపు బయలుదేరారు. తెల్లవారుజామున సుమారు 05:15 గంటల సమయంలో A1 ఉప్పరి వీరేష్ అధిక వేగంతో, ర్యాష్‌గా వాహనం నడుపుతూ సాయి రామ్ టెంపుల్ కమాన్ సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న దమ్ము రవీందర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రవీందర్ తీవ్రంగా గాయపడగా, అనంతరం వాహనం మరో బైక్‌ను మరియు సమీప హార్డ్‌వేర్ దుకాణం మెట్లను ఢీకొట్టింది. ప్రమాదం అనంతరం గాయపడిన వారి పరిస్థితిని గమనించినప్పటికీ, నిందితులు ఎటువంటి వైద్య సహాయం అందించకుండా వాహనాన్ని అక్కడే లాక్ చేసి సంఘటనా స్థలం నుంచి పరారయ్యారు. తీవ్ర గాయాలతో ఉన్న దమ్ము రవీందర్ అనంతరం మృతి చెందాడు.

**దర్యాప్తులో కీలక ఆధారాలు:** పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజీలు, రఫ్ స్కెచ్‌లు తదితర ఆధారాలను సేకరించారు. వీటి ఆధారంగా నిందితులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

**మద్యం సేవించినట్లు నిర్ధారణ:** నిందితులకు నిర్వహించిన బ్రీత్ ఆల్కహాల్ పరీక్షల్లో A1 వీరేష్ - 116 mg/100 ml, A2 క్రాంతి గౌడ్ - 186 mg/100 ml, A3 వికాస్ గౌడ్ - 90 mg/100 mlగా నమోదయ్యాయి. A4 చందన్ యాదవ్‌కు 0 mg నమోదైంది. అదనంగా రక్త నమూనాలను గోల్కొండ ఏరియా ఆసుపత్రికి పంపించారు.

**వైద్య సహాయం అందించడంలో నిర్లక్ష్యం:** ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నప్పటికీ, అక్కడి ప్రజలు సూచించినా నిందితులు సహాయం చేయకుండా ఉద్దేశపూర్వకంగా పారిపోయినట్లు దర్యాప్తులో తేలింది. ఈ నిర్లక్ష్యం వల్ల బాధితుడి పరిస్థితి మరింత విషమించి ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు పేర్కొన్నారు.

**అరెస్ట్ చేసిన నిందితులు**

A1 ఉప్పరి వీరేష్ (23), డెలివరీ ఎగ్జిక్యూటివ్, హైదర్‌షాకోట్
A2 బబ్బురు క్రాంతి గౌడ్ @ బంటి (31), IT ఉద్యోగి, శంషాబాద్
A3 కూన వికాస్ గౌడ్ (25), నిరుద్యోగి, హైదర్‌షాకోట్
A4 దర్వోర్ చందన్ యాదవ్ (26), వ్యాపారి, హైదర్‌షాకోట్

ప్రమాదానికి కారణమైన వాహనం మరియు నిందితుల మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు కొనసాగుతోంది.

# ఇంచు భూమి కూడా పోనివ్వం... పేదల జోలికొస్తే ఖబడ్దార్!

- **రాజేంద్రనగర్ పోలీసులకు తీన్మార్ మల్లన్న సీరియస్ వార్నింగ్**
- **రాజేంద్రనగర్ భూబాధితులకు టీఆర్పీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భరోసా**





**రాజేంద్రనగర్, విశాల భారతి :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో దశాబ్దాలుగా నివసిస్తున్న సుమారు 300 పేద కుటుంబాలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అండగా నిలిచారు. వారి భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియా, వారికి మద్దతుగా వ్యవహరిస్తున్న పోలీసుల తీరుపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బాధితులకు ధైర్యం చెబుతూ, వారి హక్కుల కోసం చివరి వరకు పోరాడతానని స్పష్టం చేశారు.

**"కోర్టు ఆదేశాలు పాటించకపోతే బోనులో నిలబెడతాం"**

సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దని హైకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చిందని మల్లన్న గుర్తు చేశారు. అయినప్పటికీ, రాజేంద్రనగర్ పోలీసులు రియల్ ఎస్టేట్ మాఫియాతో చేతులు కలిపి, పేదలను వేధిస్తున్నారని ఆరోపించారు. కొంతమంది పోలీసులు డబ్బులు తీసుకుని గుండాలను రంగంలోకి దించి, ప్రజలను కొట్టించడం, ఇళ్ల నుంచి తరిమేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. కోర్టు ఆదేశాలను ధిక్కరించి భూముల్లోకి వచ్చే పోలీసులను వీడియోలో చిత్రీకరించి, వారి మీదే హైకోర్టులో కేసులు వేయిస్తానని హెచ్చరించారు. ప్రజలను పోలీస్ స్టేషన్‌కు పిలిచి రాజీకి ఒత్తిడి చేసే అధికారులను కూడా దోషులుగా నిలబెడతామని గట్టిగా హెచ్చరించారు.

**"ఇంచు భూమి కూడా పోనివ్వను... అర్ధరాత్రైనా వస్తా"**

బాధితులతో నేరుగా మాట్లాడిన మల్లన్న వారికి ధైర్యం నింపారు. "మీ భూమిలో నుంచి ఇంచు భూమి కూడా పోనివ్వను. నేను మీకు అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు. ఎవరైనా అర్ధరాత్రి వేళ ఇబ్బందులు పెట్టినా, ఒక్క ఫోన్ కాల్ చేస్తే రాత్రి 2 గంటలకైనా తాను అక్కడికి చేరుకుంటానని హామీ ఇచ్చారు. ఈ పోరాటంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సైన్యం కూడా ప్రజలతో ఉంటుందని స్పష్టం చేశారు. గతంలో గౌలిదొడ్డి ప్రాంతంలో గుండాలు పేదల భూములను ఆక్రమించేందుకు ప్రయత్నించినప్పుడు, తానే వెళ్లి వాటిని అడ్డుకున్నానని మల్లన్న గుర్తు చేశారు. ప్రస్తుతం అక్కడ పేదలే గౌరవంగా జీవిస్తున్నారని, అదే విధంగా రాజేంద్రనగర్ పేదలకు కూడా న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు.ఈ భూ సమస్యపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్, హోమ్ సెక్రటరీ, ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదులు అందజేస్తున్నట్లు చెప్పారు. బాధ్యులైన పోలీసులపై, కబ్జాదారులపై చట్టపరమైన పోరాటం కొనసాగిస్తామని, పేదలకు న్యాయం జరిగే వరకు విశ్రాంతి తీసుకోబోనని మల్లన్న స్పష్టం చేశారు.

## హైదర్‌షాకోట్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- **అతివేగ కారు ఢీకొని రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి మృతి – రాపిడో బైక్ పై వెళ్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలు**



**రాజేంద్రనగర్ – విశాల భారతి:** హైదర్‌షాకోట్‌లో ఆదివారం రాత్రి చోటుచేసుకున్న భయానక రోడ్డు ప్రమాదం ఒక కుటుంబాన్ని విషాదంలో ముంచేసింది. ఎస్‌ఎంపీ పాఠశాల సమీపంలో అతివేగంగా దూసుకొచ్చిన మహీంద్రా ఎస్‌యూవీ 300 కారు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగిని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అదే సమయంలో రాపిడో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరినీ అదే కారు ఢీకొనడంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి కాలు విరిగినట్లు సమాచారం. గాయపడిన వారిని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**కారు వదిలి పరారీ అయిన యువకులు**

ప్రమాదం అనంతరం కారులో ఉన్న నలుగురు యువకులు వాహనాన్ని అక్కడే వదిలి పరారైనట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలనలు చేపట్టారు. కారు నంబర్ ఆధారంగా దర్యాప్తు జరిపి, ఆ వాహనం శంషాబాద్‌కు చెందినదిగా గుర్తించినట్లు తెలుస్తోంది.

**మద్యం మత్తు అనుమానాలు..**

కారు అత్యంత వేగంగా నడపడం వల్ల ప్రమాదం సంభవించిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. కారులో ఉన్న వారు మద్యం మత్తులో ఉండి ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. అయితే దీనిపై అధికారికంగా పోలీసులు ఇంకా నిర్ధారణ చేయాల్సి ఉంది. ఈ ఘటనపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రాంతంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది.

## గుప్తనిధుల పేరుతో మోసం – టాస్క్ ఫోర్స్ దెబ్బకు బండారం బట్టబయలు




**నాలుగు మంది అరెస్ట్... కార్లు, బైకులు, నకిలీ బంగారు నాణేలు స్వాధీనం**

**రాజేంద్రనగర్, విశాల భారతి :** రాజేంద్రనగర్ గుప్తనిధులు ఉన్నాయని నమ్మించి అమాయకులను మోసం చేస్తున్న ముఠాను శంషాబాద్ జోన్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బస్టు చేశారు. రాజేంద్రనగర్ పోలీసులతో కలిసి నిర్వహించిన ఆపరేషన్‌లో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రెండు కార్లు, ఒక ఆటో, రెండు మోటార్ సైకిళ్లు, నాలుగు మొబైల్ ఫోన్లు, 25 నకిలీ బంగారు నాణేలు, బొగ్గు, మట్టి, పూజా సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితులు మోహమ్మద్ మునావర్ అలియాస్ మున్నా (36), సయ్యద్ అలీ అష్రఫ్ (40), మోహమ్మద్ హాజీ (25), మోహమ్మద్ సల్మాన్ (29)గా పోలీసులు గుర్తించారు. వీరిలో ప్రధాన నిందితుడు మునావర్ గుడిమల్కాపూర్‌కు చెందినవాడు కాగా, ఇతరులు మేడ్చల్‌మల్కాజ్గిరి జిల్లాకు చెందినవారు. పోలీసుల వివరాల ప్రకారం, మునావర్ డెంటింగ్, పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. తక్కువ ఆదాయం కారణంగా త్వరగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గుప్తనిధులు ఉన్నాయని చెప్పి మోసం చేసే యత్నానికి పూనుకున్నాడు. తన సహచరులతో కలిసి అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని, వారి ఇళ్లలో భూమి తవ్విస్తారు. అనంతరం ముందుగానే సిద్ధం చేసుకున్న బొగ్గు సంచిలో నకిలీ బంగారు నాణేలను పెట్టి, అది గుప్తనిధి అని నమ్మిస్తారు. ఆ బొగ్గు కొంతకాలం తర్వాత బంగారంగా మారుతుందని చెప్పి అక్కడి నుంచి పరారవుతారు. ఈ విధంగా ఇప్పటివరకు 11 మందిని మోసం చేసి సుమారు రూ.1 కోటి వరకు నగదు దోచుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం.916/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మునావర్‌పై బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో కూడా గతంలో మోసం కేసు నమోదైనట్లు వెల్లడించారు.

**ప్రజలకు హెచ్చరిక**

ఇటీవల గుప్తనిధులు పేరుతో మోసాలు పెరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఎవరు ఇలాంటి మాటలు చెబితే నమ్మకూడదని, అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ ఆపరేషన్‌ను టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ కే. రవి ఆధ్వర్యంలో ఎస్ఐలు మన్సూర్ అలీ, నర్సింగ్ రావు, శేషు మరియు సిబ్బంది, రాజేంద్రనగర్ పోలీసులు కలిసి విజయవంతంగా నిర్వహించారు.

## వార్డులో మెరుగైన వీధి లైటింగ్,రెండు కొత్త స్తంభాలు ఏర్పాటు

- **చౌటుప్పల్ పురపాలక సంఘం 17వ వార్డులో ప్రజల సమస్యకు త్వరిత పరిష్కారం లభించింది**



**చౌటుప్పల్ విశాల భారతి;** పట్టణ కేంద్రంలోని వార్డులోని కల్లేట్ల నాగరాజు ఇంటి వద్ద మరియు వీరయ్య ఇంటి వద్ద ఉన్న రెండు విరిగిపోయిన పాత విద్యుత్ స్తంభాలను పూర్తిగా తొలగించి, వాటి స్థానంలో కొత్త స్తంభాలను నాటారు. దీంతో ఆ ప్రాంత వాసులు ఎదుర్కొంటున్న చీకటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికింది.ఈ అభివృద్ధి పనులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో, పురపాలక సంఘం చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ఆదేశాల మేరకు జరిగాయి. 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు మరియు కోఆప్షన్ సభ్యులు పస్తం గంగరాములు ప్రత్యక్ష పర్యవేక్షణలో పనులు పూర్తయ్యాయి.ఈ సందర్భంగా కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు మాట్లాడుతూ, శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో 17వ వార్డును అంచలంచలుగా అభివృద్ధి చేస్తాం. ప్రజలకు అవసరమైన ప్రతి చిన్న సమస్యను కూడా ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరిస్తాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్,కాంగ్రెస్ పార్టీ 17వ వార్డు అధ్యక్షుడు ఎస్.కె యూసఫ్,వార్డు పెద్దలు కల్లేట్ల నాగరాజు, ఎర్రబోతు దయాకర్ రెడ్డి, ఎండీ తాజుద్దీన్, ఇమ్మడి ఈశ్వర్, రేవెల్లి రామచంద్రం,లైన్ మెన్ తిరుమలేష్ మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు. పాత స్తంభాల స్థానంలో కొత్తవి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

- **ఆల్ ఇండియా క్రిస్టియన్స్ ఫెడరేషన్**

**ముషీరాబాద్, విశాల భారతి:** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే వరకు పోరాటం ఆగదని ఆల్ ఇండియా క్రిస్టియన్స్ ఫెడరేషన్ స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం దళిత క్రైస్తవులకు న్యాయం జరిగేలా త్వరగతిన నిర్ణయం తీసుకోవాలని కోరింది. ఈ మేరకు సోమవారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్లో ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు గద్దపాటి విజయ రాజు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ దళితులకు షెడ్యూల్ కులాల హోదా కల్పించాలన్న కమిషన్ సిఫారసులపై కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత క్రైస్తవుల సామాజిక ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ కేజీ బాలకృష్ణన్ కమిషన్ ప్రక్రియ పై స్పష్టత నిచ్చి సంబంధిత నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం దళిత క్రైస్తవులకు న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా దళిత క్రైస్తవుల సమస్యలపై స్పష్టమైన వైఖరితో స్పందించి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్దం అశోక్, స్టాలిన్ పాల్గొన్నారు.

## ఫలహారం బండి రథయాత్రలో రవికుమార్ యాదవ్




**శేరిలింగంపల్లి,విశాల భారతి ;** ఆషాఢమాస బోనాల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా జరిగిన అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు రథయాత్రలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి శ్రీ రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.గచ్చిబౌలి డివిజన్, రాయదుర్గం, దర్గా గ్రామం, సాయి నగర్ కాలనీలలో నిర్వహించిన ఈ రథయాత్రలో ఆయన అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రవి కుమార్ యాదవ్ "అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి. అమ్మవారి దీవెనలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.భక్తి, శ్రద్ధతో జరుగుతున్న బోనాల వేడుకలు, ఫలహారం బండి ఊరేగింపులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా కొనసాగాలని నిర్వాహకులను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, నరేందర్ ముదిరాజ్ తదితర నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబరాబాద్‌లో ట్రాఫిక్ రహదారులపై కాలపరిమిత చర్యలు





**శేరిలింగంపల్లి,విశాల భారతి ;** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన కన్వర్జెన్స్ సమావేశంలో ట్రాఫిక్, రహదారి మౌలిక వసతులు, వర్షాకాల సమస్యలను సమీక్షించారు. సైబరాబాద్ సీపీ ఎం. రమేష్ ఐపీఎస్, సీఎంసీ కమిషనర్ శ్రీజన ఐఏఎస్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మొత్తం 334 రహదారి పనులను సమీక్షించి, 245 చోట్ల గుంతలు పూడ్చాలని, 25 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, 65 సైన్‌బోర్డులు, 9 ఆక్రమణ ప్రాంతాలు, 53 ఫుట్‌పాత్‌లు, 13 రహదారి విస్తరణలు, 85 నీరు నిలిచే ప్రాంతాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అన్ని శాఖలు కాలపరిమితిలో పనులు పూర్తి చేసి, పాదచారుల భద్రత, ట్రాఫిక్ నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంక ఐఏఎస్, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఐఏఎస్, టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ ఐఏఎస్, జాయింట్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్‌తో పాటు అన్ని జోన్ల జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు హాజరయ్యారు.

## తల్లీ.. ఇద్దరు పిల్లలు అదృశ్యం!

**కుటుంబ కలహం తర్వాత కనిపించకుండా పోయిన ముగ్గురు.. కేసు నమోదు**





**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** కుటుంబ కలహం అనంతరం ఓ మహిళ తన ఇద్దరు చిన్నారులతో కలిసి అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం.. పలిపట్టు సునీల్‌కుమార్‌కు సుమారు ఐదేళ్ల క్రితం మల్లీశ్వరి అలియాస్ మౌనిక (22)తో వివాహం జరిగింది. వీరికి జ్ఞాన్విక్, గీతాన్విక అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. సునీల్‌కుమార్ చైతన్యపురిలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో పనిచేస్తుండగా, అప్పుడప్పుడు లారీ డ్రైవర్‌గా కూడా వెళ్తుంటాడు. ఈ నెల 6న మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో కుటుంబ విషయమై భార్య మల్లీశ్వరితో గొడవ జరిగినట్లు ఇన్‌స్పెక్టర్ శంకరయ్య తెలిపారు. అనంతరం సునీల్‌కుమార్ లారీ డ్రైవింగ్ కోసం వెళ్లిపోయాడు. ఈ నెల 9న ఉదయం సుమారు 5 గంటలకు రావి నారాయణరెడ్డి కాలనీలోని ఇంటికి తిరిగి వచ్చిన సునీల్‌కుమార్‌కు భార్య మల్లీశ్వరి అలియాస్ మౌనికతో పాటు ఇద్దరు పిల్లలు కనిపించలేదు. మల్లీశ్వరి వద్ద ఫోన్ కూడా లేదని తెలిపారు. బంధువులు, స్నేహితులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆరా తీసినా వారి ఆచూకీ లభించకపోవడంతో సునీల్‌కుమార్ పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అదృశ్యమైన తల్లీ పిల్లల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. వారి ఆచూకీ తెలిసిన వారు హయత్‌నగర్ పోలీసులకు సమాచారం అందించాలని ఇన్‌స్పెక్టర్ శంకరయ్య కోరారు.

# వైరల్ ఫీవర్లతో ఆస్పత్రులు కిటకిట!

**మొదటిపేజీ తరువాయి**

వస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. పటాన్‌చెరువు ప్రాంతంలోని ఆస్పత్రుల్లోనూ జ్వర బాధితులతో ఓపీ కౌంటర్లు రద్దీగా మారుతున్నాయి. అసలు ఇంతలా జ్వరాలు ఎందుకు పెరుగుతున్నాయి?

**వైరల్ ఫీవర్.. ఎలాంటి లక్షణాలు?**

ప్రస్తుతం రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వివిధ రకాల వైరల్ ఇన్ఫెక్షన్ల కేసులు నమోదవుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. కొన్ని జిల్లాల్లో అడెనోవైరస్ కేసులు కూడా కనిపిస్తున్నాయి. ఈ వైరస్ సోకితే తీవ్రమైన జ్వరం, విరేచనాలు, ఒళ్లు నొప్పులు, గొంతు నొప్పి వంటి లక్షణాలు కనిపించవచ్చు. కొందరిలో జ్వరం 102 నుంచి 104 డిగ్రీల వరకు నమోదవుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. సాధారణ వైరల్ ఫీవర్‌లో మొదటి కొన్ని రోజులు జ్వరం తీవ్రంగా ఉండి.. ఆ తర్వాత క్రమంగా తగ్గే అవకాశం ఉంటుంది. ఇదే సమయంలో ఫ్లూ తరహా లక్షణాలతో ఇన్ఫ్లూయెంజా వైరస్‌లు కూడా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, ఒళ్లు నొప్పులు వంటి శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఎక్కువగా నమోదవుతున్నాయి. అయితే ప్రతి జ్వరాన్ని ఒకే రకమైన వైరల్ ఫీవర్‌గా భావించడం సరికాదు. ఎందుకంటే ప్రస్తుతం వైరల్ ఫీవర్‌తో పాటు డెంగీ వంటి ఇతర జ్వరాల కేసులు కూడా నమోదవుతున్నాయి. అందుకే జ్వరం తీవ్రంగా ఉంటే స్వయంగా మందులు వేసుకోవడం కాకుండా వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం. ప్రస్తుతం వైరల్ ఫీవర్ కేసుల్లో మరో ఆందోళనకరమైన విషయం.. స్కూల్ పిల్లల్లో కేసులు ఎక్కువగా కనిపించడం.పాఠశాలల్లో ఒకరికి ఇన్ఫెక్షన్ వస్తే.. సన్నిహితంగా ఉండటం వల్ల ఇతర పిల్లలకు కూడా వ్యాపించే అవకాశం



ఉంటుంది. ఆ తర్వాత పిల్లల ద్వారా ఇళ్లలోని ఇతర కుటుంబ సభ్యులకు కూడా జ్వరం సోకుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. కొంతమంది పిల్లల్లో జ్వరం 102 నుంచి 104 డిగ్రీల వరకు నమోదవుతోంది. పిల్లల్లో అధిక జ్వరం ఎక్కువ సేపు కొనసాగితే ప్రత్యేక జాగ్రత్త అవసరం. ముఖ్యంగా చిన్నారుల్లో అధిక ఉష్ణోగ్రత కారణంగా ఫిబ్రైల్ సీజర్స్ లేదా ఫిట్స్ వచ్చే ప్రమాదం ఉండొచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అందుకే పిల్లలకు జ్వరం వచ్చినప్పుడు స్కూల్‌కు పంపకుండా విశ్రాంతి ఇవ్వడం, తగినంత ద్రవాలు అందించడం, వైద్యుల సూచన మేరకు చికిత్స అందించడం ముఖ్యం. అలాగే ఇంట్లో ఒకరికి జ్వరం ఉంటే.. ఇతరులకు వ్యాపించకుండా చేతులు శుభ్రంగా కడుక్కోవడం, వ్యక్తిగత వస్తువులను పంచుకోకపోవడం, దగ్గు–తుమ్ముల సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

**ఫీవర్ క్లినిక్స్ ఎక్కడ?**

వైరల్ జ్వరాలు పెరుగుతున్న నేపథ్యంలో మరో అంశం కూడా చర్చకు వస్తోంది. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు మారుతున్నప్పుడు ప్రజారోగ్య విభాగం ముందుగానే అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. జ్వర కేసులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, ఫీవర్ సర్వేలు, అవసరమైన మందుల లభ్యత, పరీక్షా సదుపాయాలను పెంచాల్సిన అవసరం ఉంటుంది. ముఖ్యంగా బోధనాస్పత్రుల్లో ఫీవర్ క్లినిక్స్ ఏర్పాటు చేస్తే.. సాధారణ వైరల్ ఫీవర్, డెంగీ, ఫ్లూ, ఇతర ఇన్ఫెక్షన్లను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించే అవకాశం ఉంటుంది. అయితే ప్రస్తుతం కేసులు పెరుగుతున్నప్పటికీ.. ఫీవర్ క్లినిక్స్ ఏర్పాటు విషయంలో ప్రజారోగ్య యంత్రాంగం మరింత చురుగ్గా వ్యవహరించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వర్షాకాలంలో నీటి కలుషితం, దోమల పెరుగుదల, వైరల్ ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలు ఒకేసారి వచ్చే అవకాశం ఉండటంతో ముందస్తు చర్యలు కీలకం. అంటే ఆస్పత్రికి జ్వరం వచ్చిన తర్వాత వెళ్లడం కంటే.. జ్వరాలు పెరగకుండా ముందే నివారణ చర్యలు తీసుకోవడమే ఉత్తమం.

**జ్వరం వస్తే ఏం చేయాలి? ఏం చేయకూడదు?**

వైద్యుల ప్రకారం సాధారణ వైరల్ ఫీవర్‌లో మొదటి మూడు రోజులు జ్వరం ఎక్కువగా ఉండొచ్చు. ఆ తర్వాత క్రమంగా తగ్గే అవకాశం ఉంటుంది. అయితే ప్రతి జ్వరాన్నీ వైరల్ ఫీవర్‌గా భావించకూడదు. జ్వరంతో పాటు తీవ్రమైన ఒళ్లు నొప్పులు, తలనొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నీరసం లేదా జ్వరం తగ్గకుండా కొనసాగడం వంటి లక్షణాలు ఉంటే వైద్యుడిని సంప్రదించాలి. వైరల్ ఇన్ఫెక్షన్లకు సాధారణంగా యాంటీబయాటిక్స్ అవసరం ఉండకపోవచ్చు. వైద్యుల సలహా లేకుండా యాంటీబయాటిక్స్ వాడకూడదు. జ్వరం సమయంలో శరీరంలో నీరు తగ్గే ప్రమాదం ఉంటుంది. అందుకే తగినంత నీరు, ద్రవాలు తీసుకోవాలి. సాధ్యమైనంత వరకు విశ్రాంతి తీసుకోవాలి. జ్వరంతో పాటు బాడీ పెయిన్స్, తలనొప్పి వంటి లక్షణాలు ఉంటే డెంగీ వంటి ఇతర కారణాలను కూడా వైద్యుల సూచన మేరకు పరీక్షించుకోవాలి. డెంగీ నిర్ధారణ అయితే ప్లేట్‌లెట్ల సంఖ్యను మాత్రమే చూసి భయపడాల్సిన అవసరం లేదని వైద్యులు సూచిస్తున్నారు. రోగి మొత్తం ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్యులు చికిత్స నిర్ణయిస్తారు. అందుకే ప్రస్తుతం తెలంగాణలో జ్వరాలు పెరుగుతున్న నేపథ్యంలో..జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయొద్దు.. స్వయంగా మందులు వేసుకోవద్దు.. నీరు ఎక్కువగా తీసుకోండి.. విశ్రాంతి తీసుకోండి.. లక్షణాలు తీవ్రంగా ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. వర్షాకాలంలో వైరల్ ఫీవర్లను ఎదుర్కోవడంలో వ్యక్తిగత జాగ్రత్తలతో పాటు ప్రజారోగ్య వ్యవస్థ అప్రమత్తత కూడా అంతే కీలకం.



## పోచమ్మ తల్లి బోనాల వేడుకలకు హాజరైన వడ్డేపల్లి రాజేశ్వరరావు

**పోచమ్మ తల్లి బోనాల వేడుకల్లో కాంచి మహేందర్ ఆధ్వర్యంలో ఘన సన్మానాలు**

**కూకట్ పల్లి విశాల భారతి:** ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా ఫతేనగర్‌లోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ మేడ్చల్-మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి, శంకర్ యాదవ్, వడ్డేపల్లి రాజేశ్వర్ తదితరులు పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొన్న నాయకులు అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీకి సిద్ధం

**పార్టీలకతీతంగా తరలిరావాలి.. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్ పిలుపు**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా హయత్‌నగర్‌లో మంగళవారం తిరంగా ర్యాలీ నిర్వహించనున్నట్లు బీజేపీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 11 గంటలకు హయత్‌నగర్ మదర్ డైరీ వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు తెలిపారు. దేశభక్తిని చాటే ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ వాసులు పార్టీలకతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని గంగాని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. జాతీయ జెండా దేశ ప్రజల గౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తూ స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటాలని ఆయన కోరారు. 'తిరంగా మన గర్వం.. దేశభక్తి మన బాధ్యత' అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ర్యాలీలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## కార్మిక హక్కులపై కేంద్రం కత్తి!




- **నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి**
- **ఏఐటీయూసీ 'జైల్ భరో'లో ముత్యాల యాదిరెడ్డి**

**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏఐటీయూసీ ఇచ్చిన పిలుపు మేరకు 'క్విట్ ఇండియా స్ఫూర్తితో జైల్ భరో' కార్యక్రమాన్ని సోమవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీలో నిర్వహించారు. పూలే, అంబేద్కర్ విగ్రహాల వద్ద జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పబ్బతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సరళీకరణ పేరుతో నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం ద్వారా కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తోందని ఆరోపించారు. నాలుగు లేబర్ కోడ్స్ అమలుతో 12 గంటల పని విధానం అమల్లోకి వచ్చే ప్రమాదం ఉందని, కార్మికులు స్వేచ్ఛగా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశాలు దెబ్బతింటాయని అన్నారు. పనికి తగిన సమాన వేతనం అందడం లేదని, కార్మికుల హక్కులు, ప్రయోజనాలను కాపాడేందుకు నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రైతులు, కార్మికులు, విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. రైతు వ్యతిరేక చట్టాలతో రైతులు నష్టపోయారని, పోటీ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలతో వేలాది మంది విద్యార్థులు నష్టపోయారని పేర్కొన్నారు. దేశ సంపద కొంతమంది సంపన్నుల చేతుల్లోకి వెళ్తోందని ఆరోపించిన యాదిరెడ్డి, నల్లధనాన్ని అరికడతామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం నల్లబజారు వ్యాపారులకు అండగా నిలుస్తోందని విమర్శించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి అజ్మీర్ హర్సింగ్ నాయక్, బీఓసీ జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు దౌల రాములు, ఆవుల యాదగిరి, ఎం.రాము, తగిలి మధు, వెంకటేష్, నారాయణ, బాల్‌రెడ్డి, సాయిలు, బిచ్చు నాయక్, ఆనంద్, పుల్లయ్య, కుర్మయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకోవాలి

- **ఇబ్రహీంపట్నం సాగర్ హైవేపై రాస్తారోకో**
- **సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**

**విశాల భారతి ఇబ్రహీంపట్నం**




క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ లు, మతోన్మాదం నుండి భారతదేశాన్ని కాపాడుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య పిలుపునిచ్చారు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జైల్ భరోకు పిలుపునిచ్చారు. సోమవారం ఇబ్రహీంపట్నం సాగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించి రోడ్డుపై బైఠాయించడంతో నాయకులను అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమానికి మద్దతు ప్రకటించిన సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్, పెట్టుబడుదారులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా భారతదేశాన్ని కాపాడుకోవాలన్నారు. బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద, సంస్కరణనలను వేగవంతంగా అమలు చేస్తున్నారు. అందులో భాగంగానే లేబర్ కోడ్ ల అమలుకు ఫైనల్ రూల్స్ ను నోటిఫై చేసింది. 2025విద్యుత్ సవరణల బిల్లు, విత్తన చట్టానికి ప్రతిపాదించారు. సులభతర వ్యాపారం పేరుతో పెట్టుబడిదారుల గరిష్ట లాభాల కోసం కార్మిక చట్టాలను రద్దు చేశారు. రోజువారి పని దినాన్ని 8గంటల నుండి 12 గంటలకు పెంచుకునేందుకు యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. సమ్మె హక్కును కాలరాస్తూ ఆంక్షలు విధించారు. కార్మిక సంఘాల గుర్తింపు, రిజిస్ట్రేషన్ ను కష్టతరం చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ గాలికి వదిలేశారు. కార్మికుల ఉద్యోగ భద్రత, కనీస వేతనానికి నోచుకునే పరిస్థితి లేదు. లేబర్ కోడ్స్ అమలు అయితే తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులు కోల్పోతారు. వెంటనే 4 లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో ఏటా 18 లక్షల కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ కు వస్తుండగా కనీస మద్దతు ధర అమలు జరగకపోవడం వల్ల రైతులు ఏటా 4లక్షల కోట్లు నష్టపోతున్నారు. రైతులకు గిట్టుబాటు ధరలతోపాటు పంట రుణాల సౌకర్యం, ప్రకృతి వైపరీత్యాల నష్టపరిహారం, బీమా సౌకర్యం కల్పించాలి. కనీసం మద్దతు ధరల చట్టాన్ని పార్లమెంట్ లో ఆమోదించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మారుస్తూ విబిజి రామ్ జి గా తీసుకు వచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంత్యోదయ పథకం ద్వారా నిరుపేదలకు 35 కేజీల బియ్యాన్ని రద్దుచేసి ఒక్కొక్క మనిషికి 7 కేజీలు మాత్రమే ఇవ్వాలని ఆహార భద్రత చట్టంలో తీసుకు వచ్చిన సవరణలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. 2025 విద్యుత్ సవరణ బిల్లు వెంటనే రద్దు చేయాలి ఈ చట్ట ప్రకారం విద్యుత్ ఉత్పత్తి బాధ్యతలు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి పోవడంతో తెలంగాణలో వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్తును సరఫరా గ్యారెంటీ ఉండదన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుంచి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ప్రజలందరు నయా ఉదారవాద, సంస్కరణనలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సామెల్, సిఐటియు జిల్లా అధ్యక్షులు రుద్ర కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, స్వప్న, ఎల్లేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాంచందర్, జిల్లా ఉపాధ్యక్షులు ముసిలయ్య, బుగ్గరాములు, రావుల జంగయ్య, తావు నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజయ్య, కందుకూరి జగన్, జిల్లా ఉపాధ్యక్షులు చేతళ్ల జంగయ్య, సైదమ్మ, కుమార్, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శారద, గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తరంగ్, శ్రీకాంత్, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు గజ్జల మహేష్, కంబాలపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**Ch. బుగ్గరాములు**
**రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి**



## కుత్బుల్లాపూర్‌లో ఘనంగా బోనాల వేడుకలు

**కుత్బుల్లాపూర్,విశాల భారతి;** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ గ్రామం, చింతల్ ప్రాంతాల్లో సోమవారం బోనాల పండుగ వేడుకలు వైభవంగా నిర్వహించారు. భక్తుల సందడి, డప్పు చప్పుళ్లు, ఆధ్యాత్మిక వాతావరణం మధ్య పాలారం బండి ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా నాయకుడు నల్ల జైశంకర్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గొప్ప పండుగ అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.బోనాల సందర్భంగా ఆయా ప్రాంతాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో కుత్బుల్లాపూర్ గ్రామం, చింతల్ ప్రాంతాల్లో పండుగ సందడి నెలకొంది.తెలంగాణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపిన నల్ల జైశంకర్ గౌడ్ అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో పులి బలరాం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## ఏఐతో కొత్త దారులు.. స్టార్టప్‌లతో ఉపాధి

- **ఉద్యోగం కోసం ఎదురుచూడొద్దు.. ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి**



**శేరిలింగంపల్లి విశాల భారతి;** మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని యువత నూతన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ సూచించారు. గచ్చిబౌలిలోని డ్రేపర్ స్టార్టప్ హౌస్‌లో నిర్వహించిన 'ఫౌండర్ ఫోర్జ్‌ఎక్స్-జర్నీ ఆఫ్ ఎక్స్‌లెన్స్' కార్యక్రమంలో విద్యార్థులతో ఆయన మాట్లాడారు. కృత్రిమ మేధ, డిజిటల్ సాంకేతికత, నూతన ఆవిష్కరణలను నేర్చుకుని తమ ప్రతిభను పెంచుకోవాలన్నారు. ఉద్యోగం పొందడమే లక్ష్యంగా కాకుండా.. ఆలోచనలకు వ్యాపార రూపమిచ్చి స్టార్టప్‌లు ఏర్పాటు చేసి, తాము ఉపాధి పొందడంతోపాటు ఇతరులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. కమ్యూనికేషన్, నాయకత్వం, బృందంగా పనిచేయడం, సృజనాత్మకత వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. వైఫల్యాలను అనుభవాలుగా మలుచుకుని లక్ష్య సాధనకు పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కేఎల్ యూనివర్సిటీ, మల్లారెడ్డి యూనివర్సిటీలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- **బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి**



**సైబరాబాద్ విశాల భారతి;** మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్ ఆర్టీఓ కార్యాలయం సమీపంలో సోమవారం భయంకరమైన రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరొకరికి స్వల్ప గాయాలు అయ్యాయి.ఈ ప్రమాదంలో వేగంగా వచ్చిన థార్ ఎస్‌యూవీ వాహనం (రిజిస్ట్రేషన్ నంబర్ AP 40 HU 0555) ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది.ఢీ తీవ్రతకు బైక్‌పై వెనుక కూర్చున్న వ్యక్తి తీవ్రంగా గాయపడి స్పాట్లోని ప్రాణాలు కోల్పోయాడు.మృతుడిని వనపర్తి జిల్లాకు చెందిన చెల్లా శ్రీనివాసులు (50)గా గుర్తించారు. బైక్ నడుపుతున్న శివకుమార్‌కు మాత్రం స్వల్ప గాయాలు తగిలాయి. ఆయన్ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. ప్రమాదానికి సంబంధించి కేసు నమోదు చేసిన పోలీసులు కారణాలపై విచారణ చేపట్టారు. సదరు థార్ వాహనం పునతి అభినయ్ పేరిట రిజిస్టర్ అయి ఉందని, గతంలో టింటెడ్ గ్లాస్ వాడినందుకు జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీసులు చలాన్ వేసినట్లు తెలుస్తోంది.ప్రమాద కారణాలపై పూర్తి విచారణ కొనసాగుతోంది.

## కట్ట మైసమ్మకు భక్తిశ్రద్ధలతో బోనాలు

- **సురంగల్‌లో ఘనంగా ఆషాఢ మాస బోనాల వేడుకలు**



**మొయినాబాద్ ఆగస్టు 10(విశాలభారతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్‌లో కట్ట మైసమ్మ బోనాల వేడుకలను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకుని ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. డప్పుల మోత, మేళతాళాల మధ్య బోనాల ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. గ్రామంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నందివనపర్తి గ్రామంలో మారుమోగిన మహంకాళి మారుబోనం

- **తొలి బోనం రుద్రాభిషేకం వస్త్రాలంకరణ మారు బోనం**
- **శాలివాహన సంఘం అధ్యక్షులు కొండాపురం భాస్కర్**



**విశాల భారతి ఇబ్రహీంపట్నం;** యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు కొండాపురం భాస్కర్ కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో మహంకాళి అమ్మవారికి తొలి బోనం, రుద్రాభిషేకం, వస్త్రాలంకరణ మారు బోనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండాపురం భాస్కర్ మాట్లాడుతూ ఈ మహంకాళి బోనాల ఉత్సవాలు శాలివాహన సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు. మహంకాళి అమ్మవారి కృప దీవెనలతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి, రైతులు ధాన్య సిరులతో ఇల్లు సమృద్ధిగా నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొండాపురం సుష్మ శ్రీశైలం, కొండాపురం సంధ్య నాగరాజు, ప్రధాన కార్యదర్శి జపాల శ్రీనాథ్, శాలివాహన సంఘం సభ్యులు, కుల పెద్దలు, కొండాపురం రాములు, దానయ్య జంగయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మిస్టరీ లుక్‌తో అదరగొట్టిన ఫస్ట్ లుక్

నారా రోహిత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కపాలి'. పోలీస్ బ్యాక్‌డ్రాప్‌తో సాగే డిఫరెంట్ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను దర్శకుడు రామ్ గన్ని రూపొందిస్తున్నారు. ఇందులో హన్సిక మోత్వాని కథానాయికగా నటిస్తోంది. విభిన్నమైన కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొనగా.. తాజాగా హన్సిక పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఆమె ఫస్ట్ లుక్ మరింత క్యూరియాసిటీని పెంచింది. మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ లుక్‌ను ఎంతో క్రియేటివ్‌గా డిజైన్ చేశారు. హన్సిక ముఖాన్ని బ్లాక్ అండ్ వైట్ హ్యాండ్ స్కెచ్ తరహాలో చూపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్, సీరియస్ లుక్ చూస్తుంటే సినిమాలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్లు అనిపిస్తోంది. సాధారణమైన దుస్తులతో, మెడలో చిన్న చైన్‌తో కనిపిస్తున్న హన్సిక చూపుల్లో ఏదో తెలియని రహస్యం దాగి ఉన్నట్లుగా పోస్టర్‌ను రూపొందించారు.హన్సిక ముఖంతో పాటు పోస్టర్ బ్యాక్‌గ్రౌండ్‌లో కనిపించే అంశాలు కూడా సినిమా కథపై ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రాచీన కాలానికి చెందినట్లుగా కనిపించే కొన్ని గుర్తులు, వింతైన సింబల్స్ పోస్టర్ చుట్టూ కనిపిస్తున్నాయి. మరోవైపు చీకటి అడవిలో భారీ చెట్ల మధ్య నుంచి సూర్యకాంతి ప్రసరించేలా రూపొందించిన విజువల్ కూడా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా అడవిలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి నీడ పోస్టర్‌లో మరింత సస్పెన్స్‌ను క్రియేట్ చేస్తోంది. దీంతో 'కపాలి' కేవలం సాధారణ హారర్ కథ కాకుండా.. మిస్టరీ, సైకాలజీ, సస్పెన్స్ అంశాలతో కూడిన డార్క్ థ్రిల్లర్‌గా ఉండబోతుందా అనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.